

RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 307 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 24, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,


## మోడీ ఇంటిపేరుపై రాహుల్ వ్యాఖ్యలు

- రెండేళ్ల జైలు విధించిన సూరత్ కోర్టు
- వెంటనే బెయిల్ కూడా మంజూరు



**అహ్మదాబాద్,మార్చి23(ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గుజరాత్ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో రాహుల్ గాంధీని దోషిగా తేల్చిన న్యాయస్థానం.. రెండేండ్లు జైలు శిక్ష విధించింది. మోదీ ఇంటి పేరును ఉద్దేశించి కర్ణాటకలో 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. దొంగలందరి

మిగతా... 2లో





## పంట నష్టపోయిన
# రైతులకు భరోసా

- ఎకరాకు పదివేల పరిహారం ఇస్తాం
- కౌలు రైతులకు కూడా దీనిని వర్తింపచేస్తాం
- పంటనష్టంపై కేంద్రానికి నివేదిక ఇవ్వబోం
- గతంలో ఇచ్చిన దానికే దిక్కూదివాణం లేదు
- కేంద్రం తీరు మరీ దారుణంగా ఉంటోంది
- ఖమ్మంలో జిల్లాలో పంటనష్టాన్ని పరిశీలించిన సిఎం కెసిఆర్

**ఖమ్మం,మార్చి23(ప్రజామంటలు):** పంటనష్టపోయిన రైతులను ఆదుకుంటామని, తమది రైతు ప్రభుత్వమని సిఎం కెసిఆర్ తెలిపారు. తెలంగాణలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని గుర్తు చేశారు. పంట నష్టంపై గతంలో కేంద్రానికి నివేదికలు పంపినా ఎలాంటి సాయం చేయలేదని సీఎం కేసీఆర్ అన్నారు. అందుకే ఇండియాలోనే ఫస్ట్ టైం కేవలం రాష్ట్ర ప్రభుత్వమే నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు అందజేస్తామని, కౌలు రైతులను సైతం ఆదుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. వాళ్లక్కూడా న్యాయం చేస్తామన్నారు. ఎకరానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.228కోట్లను ఇప్పుడే మంజూరు చేస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వీచిన

మిగతా... 2లో

## కౌలు రైతులకూ పదివేల పరిహారం

- రైతుల ఆత్మస్థయిర్యం దెబ్బతినొద్దన్నదే లక్ష్యం
- తెలంగాణ రైతులకు భరోసా కల్పించిన సిఎం కెసిఆర్



**కరీంనగర్,మార్చి23(ప్రజామంటలు):** రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దనే పంట నష్టం కింద రూ.10 వేలు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం రామచంద్రపూర్ లో సీఎం కేసీఆర్ పర్యటించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. మరో రెండు,మూడుసార్లు వడగండ్ల వాన రావొచ్చనని అప్రమత్తంగా ఉండాలని రైతులకు కేసీఆర్ సూచించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రాష్ట్ర రైతులను తామే ఆదుకుంటామన్నారు. ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామని, వెంటనే వీటిని రైతులకు అందజేస్తామని తెలిపారు. అన్ని జిల్లాలలో అకాల వర్షాలతో 2.28 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా కేసీఆర్ వెల్లడించారు. 1,29,446 ఎకరాల్లో మొక్కజొన్న, 72,709 ఎకరాల్లో వరి, 8,865 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతిందని తెలిపారు. పంట నష్టంపై కేంద్రాన్ని

మిగతా... 2లో



## ఉద్యోగ ప్రక్రియ ఆపేయాలన్న కుట్ర

- రేవంత్, బండిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి , తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌లకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఉద్యోగాల జాతరకు పాతరేయాలన్న విపక్షాల కుట్రలు సాగనివ్వబోమని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఒక్క దురదృష్టకర సంఘటనను బూచిగా చూపి

మిగతా... 2లో



## ఫామ్‌హౌజ్ నుంచి రైతుల వద్దకు రప్పించాం

- కెసిఆర్ పర్యటనపై బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** కేసీఆర్ అహం కారాన్ని అణిచివేసి ఫామ్ హౌస్ నుంచి పొలం వరకు తీసుకొచ్చిన ఘనత బీజేపీదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పారు. 8 ఏళ్లుగా పంట నష్టపోయిన రైతులకు కేసీఆర్ పరిహారం ఇచ్చారా అని నిలదీశారు. కేంద్రాన్ని తిట్టడమే తప్ప రైతులకు కేసీఆర్ చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. రైతుల నోట్లో మట్టికొట్టిన

మిగతా... 2లో



## దేశంలో మళ్లీ కరోనా...

- పెరుగుతున్న కేసులతో ఆందోళన
- 1300 మందికి పాజిటివ్‌గా గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి23(ప్రజామంటలు):** దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా అదుపులోనే ఉందనుకున్న మహమ్మారి మరోసారి కోరలు చాస్తోంది. గత ఐదు రోజులుగా వెయ్యి చేరువలో కేసులు నమోదవుతున్నాయి. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గత 24 గంటల్లో 89,078 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. ఏకంగా 1,300 మందికి పాజిటివ్‌గా తేలింది. ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం 140 రోజుల తర్వాత ఇదే మొదటిసారి.

మిగతా... 2లో



## చంచల్‌గూడ జైలుకు
# తీన్మార్ మల్లన్న

- ప్రాణాలకు ప్రమాదం ఉందన్న భార్య, తల్లి
- గవర్నర్ తమిళసైని కలిసి ఫిర్యాదు

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** తీన్మార్ మల్లన్నను రిమాండుకు తరలించిన అనంతరం ఆయన భార్య మమత నేరుగా గవర్నర్ తమిళి సైను కలిశారు. తన భర్తను అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి జెలుకు తరలించాలని, అక్కడ ఆయనకు ప్రమాదం ఉందని గవర్నర్‌కు మమత ఫిర్యాదు చేశఆరు. పోలీసులపై తమకు నమ్మకం లేదన్న ఆమె.. మల్లన్నపై పెట్టిన కేసులపై సీబీఐతో

మిగతా... 2లో

## వెబ్‌సైట్‌లో పదోతరగతి
# హాల్‌టిక్కెట్లు

- 24వ తేదీ నుంచి అందుబాటులో హాల్‌టికెట్లు

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ నుంచి హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని.. డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. మార్చి 24వ తేదీ ఉదయం నుంచి వెబ్ సైట్ లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. అటు హాల్ టికెట్లపై ప్రధానోపాధ్యాయుని సంతకం లేకున్నా పరీక్షలకు

మిగతా... 2లో





## ఉద్యోగులను పరీక్షకు ఎలా అనుమతించారు..?

- ఇద్దరే దోషులుని కెటిఆర్ ఎలా చెబుతారు
- పిఎ తిరుపతి,రాజశేఖర్‌లది ఒకే మండలం
- లీకేజీపై మరో ఆరు విమర్శలు గుప్పించిన రేవంత్

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ ఘటనకు మంత్రి కేటీఆరే బాధ్యత వహించాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. తప్పుచేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు పరీక్షా ఎట్లా రాస్తారు అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో టీఎస్పీఎస్సీ చైర్మన్, సెక్రెటరీలను

మిగతా... 2లో



## భారతీయుల వ్యక్తిగత డేటా చోరీ

- సైబర్ నేరస్థుల ముఠాను పట్టుకున్న పోలీసులు
- డేటాతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా
- జస్ట్ డయల్‌కు నోటీసులు జారీ
- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** భారతీయుల వ్యక్తిగత డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. డేటా చోరీ చేస్తున్న ఆరుగురు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఆధార్, పాన్ కార్డ్ , బ్యాంకు వివరాలను కొట్టేసిన ముఠా నేరాలకు పాల్పడుతోంది. అంతేకాదు ఆ డేటాను సైబర్ నేరగాళ్లకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఠాను పట్టుకున్న అనంతరం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్ల మందికి సంబంధించిన వ్యక్తి గత డేటాను ఈ ముఠా చోరీ చేసిందన్నారు. ఆధార్, పాన్ కార్డ్, బ్యాంకు అకౌంట్‌లకు సంబంధించిన

మిగతా... 2లో

## కవిత పిటిషన్‌పై
# విచారణ వాయిదా

- 24కు బదులు 27న విచారిస్తామన్న సుప్రీం
- మరోమారు ఈడీ పిలుస్తుందేమోనన్న ఆందోళన



**న్యూఢిల్లీ,మార్చి23(ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా దుమారం రేపుతోన్న ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై ఈ నెల 24న కాకుండా ఈ నెల 27న సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. సుప్రీంకోర్టు కాజ్ లిస్ట్‌లో కవిత పిటిషన్ ఉంది. మహిళల విచారణపై ఈడీకి తగిన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ సుప్రీంలో కవిత పిటీషన్ దాఖలు చేశారు. కవిత పిటీషన్‌పై న్యాయమూర్తులు అజయ్ రస్తోగి, బేలా త్రివేదీల ధర్మాసనం విచారణ జరపనుంది. కవిత పిటిషన్‌పై ఈనెల 24వ తేదీనే విచారిస్తామంటూ మొదట తెలిపిన సిజెఐ ధర్మాసనం ఆ తర్వాత 27వ తేదీకి మార్చింది. వాస్తవానికి కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు మూడుసార్లు ప్రశ్నించారు. ఈ నెల 11, 20, 21 తేదీల్లో ఆమె మూడుసార్లు ఈడీ ఎదుట హాజరయ్యారు. తన వద్ద ఉన్న 10 ఫోన్లను ఈడీ అధికారులకు అప్పగించారు. కీలక పత్రాలు కూడా సమర్పించారు. కవిత ఈడీ ఎదుట హాజరైన ప్రతిసారీ ఆమెను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఈడీ అధికారులు ఆమెను అరెస్ట్ చేయలేదు. కేవలం ప్రశ్నించి వివరాలు రాబట్టుకున్నారు. కవిత పిటిషన్‌పై సుప్రీం సడన్ డెసిషన్‌తో బీఆర్ఎస్‌లో మళ్లీ టెన్షన్ మొదలైంది. సుప్రీంలో కవిత పిటిషన్ విచారణకు మరో మూడు రోజుల గడువు పెరగడంతో ఈలోగా ఈడీ మరోసారి నోటీసులు జారీ

మిగతా... 2లో

## ప్రజానాడి



## ఉద్యోగ ప్రక్రియ
# ఆపేయాలన్న కుట్ర

(మొదటి పేజీ తరువాయి)
మొత్తం నియామకాల ప్రక్రియను ఆపేయాలన్నదే బీజేపీ, కాంగ్రెస్ కుతంత్ర మని మండిపడ్డారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వేరు ప్రభుత్వం వేరు అన్న ఇంగిత జ్ఞానం లేని అజ్ఞానులు అంటూ రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌ను ఉద్దేశిస్తూ కేటీఆర్ విమర్శించారు. వెకిలి మకిలి ఆరోపణలతో బట్టగాల్చి మీదేసే చిల్లర ప్రయత్నాలను సహించేది లేదని, మతిలేని మాటలు మాట్లాడుతున్న పిచ్చి నేతల రాజకీయ ఉచ్చులో యువత చిక్కుకోవద్దని కేటీఆర్ సూచించారు. ఉద్యోగాల ప్రిపరేషన్‌ను కొనసాగించాలని యువతకు మంత్రి కేటిఆర్ విజ్ఞప్తి చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విచారణను సిట్ అధికారులు వేగవంతం చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని సిట్ తెలిపింది. ఒకే మండలంలో వంద మందికి 100 మార్కులు వచ్చినట్లు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఆరో పణలపై రేవంత్ ఆధారాలు సమర్పించలేదని సిట్ అధికారులు పేర్కొన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిద్ధపడుతోంది. న్యాయపరమైన సలహాలు తీసుకొని రేవంత్‌పై చర్యలు తీసుకుంటామని సిట్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఫామ్‌హౌజ్ నుంచి
# రైతుల వద్దకు రప్పించాం

(మొదటి పేజీ తరువాయి)
కేసీఆర్.. కేంద్రంపై విమర్శలు చేయడం సిగ్గుచేటున్నారు. తక్షణమే సమగ్ర పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సంజయ్ డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేయాలని ఉంటే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని చెప్పారు. ఫసల్ బీమా యోజన అమలైతే రైతులకు లాభం కలిగితే ఆ మంచి పేరు కేంద్రానికి పోతుందన్న దురుద్దేశంతోనే రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న టైమ్ లో కేసీఆర్ కు రైతులు గుర్తుకువచ్చారా అని ఎద్దేవా చేశారు. ఎకరానికి రూ.10 వేలు సరిపోవని, రైతులకు పెట్టుబడి ఖర్చులకు కూడా రావని అన్నారు. మరోవైపు పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపకుండా.. కేంద్రాన్ని అడగడమే దండగనడం సిగ్గుచేటని విమర్శించారు. రైతుల పక్షాన పోరాడాల్సిన కమ్యూనిస్టులు అధికార పార్టీకి భజన చేయడం విచారకరమని సంజయ్ తెలిపారు.

# దేశంలో మళ్లీ కరోనా...

(మొదటి పేజీ తరువాయి)
తాజా కేసులతో దేశంలో ఇప్పటి వరకు కరోనా బారిన పడినవారి సంఖ్య 4,46,99, 418కి చేరింది. ప్రస్తుతం దేశంలో 7,605 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ముగ్గురు మృతి చెందారు. తాజా మరణాలతో మొత్తం కరోనా మృతుల సంఖ్య 5,30,816కి చేరింది. ఇక కరోనా మహమ్మారి నుంచి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 4,41,60,997 మంది కోలుకున్నారు. ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. రికవరీ రేటు 98.79 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# ఉద్యోగులను పరీక్షకు ఎలా అనుమతించారు..?

(మొదటి పేజీ తరువాయి)
విచారించాలని కోరారు. ఆ ఘటనపై సీఎం కేసీఆర్ మంత్రులతో, అధికారులతో సమీక్ష చేశారని, ఆ తర్వాత మంత్రి కేటీఆర్ ఆర్ ప్రెస్ మీట్ పెట్టి ఇద్దరే దోషులని చెప్పారన్నారు. ఇద్దరే దోషులని కేటీఆర్ అలా ఎలా చెప్తారు అని మండిపడ్డారు. పేపర్ లీక్ లో కేటీఆర్ పీఏ తిరుపతి ఇన్వాల్మెంట్ ఉందన్న ఆయన.. తిరుపతి, రాజశేఖర్ ఇద్దరిదీ ఒకటే మండలం అని చెప్పారు. వీరిద్వారా పేపర్ లీక్ జరిగిందని ఆరోపించారు. వారి మండలంలో వందకు పైగా మార్కులు వచ్చాయని తెలిపారు. దానిపై ప్రశ్నిస్తేనే తనకు సిట్ నోటీసులు జారీ చేశారని విమర్శించారు. భయపెట్ట డానికి తనకు నోటీసులు ఇచ్చారని రేవంత్ రెడ్డి చెప్పారు. పాదయాత్రలో ఉన్నా సిట్ ముందుకొచ్చానని, తన వద్ద ఉన్న సమాచారం, అభిప్రాయాలను సిట్ చీఫ్ అధికారి ఏఆర్ శ్రీనివాస్ కు ఇచ్చానని స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్ ను విచారించకుండా తనకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. కేటీఆర్ మాట్లాడిన ప్రెస్ మీట్ అంశాలతో కూడిన రిపోర్టును సైతం సిట్ కు సమర్పించానని రేవంత్ చెప్పారు. కేటీఆర్ కు ఆ ఇద్దరే దోషులని ఎలా తెలుసు.. అని తాను అడిగినట్టు చెప్పారు. పేపర్ లీకేజీ బీజేపీ కుట్ర అని మంత్రి కేటీఆర్ చెప్పారని, ఆయన వద్ద అన్ని విషయాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారించండి అని చెప్పానని, గతంలో కేటీఆర్ టీఎస్పీఎస్సీకి వెళ్లి అప్పటి ఛైర్మెన్ ఘంట చక్రపాణిని కలిసిన ఫొటోలు కూడా ఇచ్చానన్నారు. టీఎస్పీఎస్సీలో కంప్యూటర్లు మార్చాలని చెప్పిన విషయం, సిస్టమ్స్ మార్చిన విషయం చెప్పానని రేవంత్ తెలిపారు. ముందు కేటీఆర్ ను అరెస్ట్ చేసి విచారించాలని చెప్పానన్నారు. సిట్ విచారణ మొదలు పెట్టకముందే కేటీఆర్ అలా చెప్పడంతో తమకు కేటీఆర్ పైనే అనుమానం ఉందని రేవంత్ అన్నారు.

# భారతీయుల వ్యక్తిగత డేటా చోరీ

(మొదటి పేజీ తరువాయి)
పూర్తి డేటాను ఈ ముఠా దొంగిలించిందని, పలు ఆన్ లైన్ వెబ్ సైట్ల నుంచి డేటాను చోరీ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డేటాతో పాటు పలు బ్యాంక్‌ల క్రెడిట్ కార్డుల డేటా, పాన్ కార్డ్, పాలసీ బజార్ వంటి పేరున్న ఆర్గనైజేషన్ల నుంచి డేటాను చోరీ చేశారని స్టీఫెన్ గుర్తించామని, స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 16.8 కోట్ల మంది దేశ పౌరుల డేటా చోరీకి గురైందని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. డిఫెన్స్, ఆర్మీ ఉద్యోగులకు చెందిన సెన్సిటీవ్ డేటాను సయితం అమ్మకానికి పెట్టారన్నారు. ఈ డేటా అంతా సైబర్ నేరగాళ్లకు అమ్ముతున్నారని స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. నిందితులు పబ్లిక్ కు ఫోన్ చేసి.. బిల్ పే చేయలేదని, ఆప్ డేట్ చేయాలని ఫోన్లు,



రవీంద్ర తెలిపారు. మొత్తం చోరీ చేసిన డేటాను ఈ ముఠా అధిక మొత్తంలో డబ్బుకు అమ్ముకుంటోందన్నారు. దేశ వ్యాప్తంగా చోరీకి పాల్పడ్డ నిందితులను గుర్తించామన్నారు. సైబరాబాద్ పరిధిలో ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసినట్లు చెప్పారు. ప్రము ఖంగా నాగపూర్, ఢిల్లీ, ముంబైకి చెందిన ముఠాగా గుర్తించామన్నారు.
ఇకపోతే చోరీ కేసు సిట్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేధించేందుకు ఐపీఎస్ అధికారితో సిట్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. కేసులో కీలకంగా ఉన్న జస్ట్ డయల్‌కు నోటీసులు ఇచ్చి విచారిస్తామని, బ్యాంక్ ఆఫ్ బరోడా , ఎస్‌బీఐ డేటా దొరికిందని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. పలు ఆన్‌లైన్ వెబ్‌సైట్ల నుంచి డేటా చోరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కొంతమంది ఉద్యోగుల నుంచే వ్యక్తిగత డేటా లీక్ అవుతోందని తెలిపారు. నాగ్‌పూర్, ఢిల్లీ, ముంబైకి చెందిన ముఠాగా మెసేజ్ లు చేస్తుంటారని గుర్తించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 16 కోట్ల మంది వ్యక్తిగత డేటాను చోరీ చేసినట్లు కనుగొన్నారు. దీంట్లో ప్రముఖంగా ఉమెన్ డేటా కూడా చోరీకి గురైందని గుర్తించారు. వివిధ కంపెనీలు, బ్యాంకుల్లో ఇన్సూరెన్స్, లోన్ల కోసం అప్లై చేసుకున్న దాదాపు 4 లక్షల మంది డేటా చోరీకి గురైందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. అంతేకాదు.. డిఫెన్స్, ఆర్మీ ఉద్యోగుల సెన్సిటివ్ డేటా సైతం చోరీకి గురైందని తేల్చారు. ఫేస్ బుక్, ట్విట్టర్ వాడే7 లక్షల మంది వ్యక్తిగత డేటా, వారి ఐడీలు, పాస్ వర్డులను సైబర్ నేరగాళ్లు చోరీ చేసినట్లు గుర్తించారు. దేశంలోని 16 కోట్ల 80 లక్షల మంది డేటాను సైబర్ నేరగాళ్లకు నిందితులు అమ్మకానికి పెట్టారని గుర్తించారు. ఎస్బీఐ, బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకులకు చెందిన డేటా కూడా చోరీకి గురైనట్లు గుర్తించారు. అంతేకాదు.. ఐటీ ఉద్యోగుల డేటాను కూడా చోరీ చేశారు. ఈ కేసులో మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు.

# కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)
చేయవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈడీ తదుపరి నోటీసులు వస్తే కవిత అరెస్ట్ గ్యారంటీ అనే ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఢిల్లీలో రెండు రోజుల ఈడీ విచారణను ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకుని బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా ప్రగతిభవన్‌కు వెళ్లి తండ్రి, సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు.

మూడు రోజులుగా ఢిల్లీలో జరిగిన పరిణామాలను, ఈడీ విచారణ అంశాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈనెల 24న సుప్రీంకోర్టులో వాదనలు ఎలా ఉండాలనే దానిపైనా చర్చించినట్లు సమాచారం. ఈడీ విచారణ గురించి, తనను ప్రశ్నించిన అంశాలను, విచారించిన తీరును కేసీఆర్‌కు కవిత వివరించినట్లు తెలిసింది. బీజేపీని రాజకీయంగా.. కేంద్ర దర్యాప్తు సంస్థలను న్యాయపరంగా.. ఎలా ఎదుర్కొందామన్న దానిపై సీఎం సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకుగాను ఎటువంటి వ్యూహాలను అనుసరించాలన్నదానిపై ఆయన పలు సూచనలు చేసినట్లు సమాచారం.

సీఎంతో భేటీలో.. కవితతోపాటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మరికొందరు పార్టీ నేతలున్నట్లు సమాచారం. ప్రగతి భవన్‌లో భేటీ నేపథ్యంలో చాలాసేపు అక్కడే గడిపిన కవిత.. ఆ తర్వాత హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యుల మధ్య ఉగాది పండుగను జరుపు కొన్నారు. ఈ సందర్భంగా ఇంట్లోనే ఆమె పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# కౌలు రైతులకూ పదివేల పరిహారం

(మొదటి పేజీ తరువాయి)
సహాయం అడిగే ప్రసక్తి లేదన్నారు. పంట నష్టంపై నివేదికలు పంపినా ఎలాంటి ఉపయోగం ఉండడం లేదన్నారు.
పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం 84 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని తెలిపారు. యాసంగి సాగులో తెలంగాణ నెంబర్ 1 స్థానంలో ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పంటలు బాగా పండు



తున్నాయని కేసీఆర్ అన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన కౌలు రైతులను సైతం ఆదుకుంటామని సీఎం కేసీఆర్ భరోసా కల్పించారు. మహబూబా బాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఇటీవల అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌లో పంటలను పరిశీలిం చిన అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10వేలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదలకు సంబంధించిన జీవో జారీ చేసిందన్నారు. పంట నష్టం దెబ్బతిందని రైతులు నారాజ్ కావొద్దని సూచించారు. రాష్ట్ర జీడీపీ పెరుగుతున్నది. ప్రజలకు పని దొరకుతుంది. ప్లలెలన్నీ సుఖ సంతోషాలతో ఉన్నాయి. కాబట్టి ఆ పరిస్థితిని వెనక్కి పోనివ్వొద్దు. ఎట్టి పరిస్థితుల్లో ఆత్మస్థయిర్యం



కోల్పోవద్దు. మీ వెంట కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా ఉంటుంది. రైతులు ఆత్మస్తయిర్యం దెబ్బతీసుకోకుండా నిలబడి ఉండాలి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సందర్భంలో తట్టుకోవాలి తప్పా.. మనసు చిన్నబుచ్చుకొని నారాజ్ కావొద్దు. ఇంకా బలంగా పని చేస్తూ ముందుకుపోవాలి. పంట సాయానికి సంబంధించి సీఎస్ జీవో సైతం జారీ చేశారు. త్వరలోనే రైతులందరికీ డబ్బులు వస్తాయ్. అక్కడక్కడ కౌలు రైతులు సైతం ఉన్నరు. వారు కూడా మొత్తం మునిగిపోతరు కాబట్టి వారిని సమన్వయం చేసి వారికి సహాయం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలి చ్చాం. సీఎస్ ఆదేశాలు జారీ చేస్తారు. ఈ సందర్భాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. మర్పల్లిలో వడగళ్లు భారీగా కురిశాయి. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ కొన్ని జిల్లాల్లో నష్టం జరిగింది. జగిత్యాలలోనూ నష్టం జరిగిందని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే తెలిపారు. ఎక్కడ నష్టం జరిగినా ఆదుకుంటాం. ఉజ్వలమైన తెలంగాణ వ్యవసాయరంగం.. ఎందుకు పరిహారం పెంచి ఇస్తున్నామంటే.. రైతాంగం నారాజ్ కావొద్దని.. తెలం గాణలో వ్యవసాయరంగానికి సంతరించబడిన స్థితి ఎట్టిపరిస్థితుల్లో మళ్లీ ముందడుగు వేయాలే తప్ప వెనుకడుగు వేయొద్దని సదుద్దేశంతో ముందుకెళ్తున్నాం. దీన్ని అందిపుచ్చుకొని రైతులోకం గొప్పగా ముందుకురావాలి. ధైర్యం కోల్పోకూడదు' అంటూ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

## చంచల్‌గూడ జైలుకు
# తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)
విచారణ జరిపించాలని కోరినట్టు స్పష్టం చేశారు. తన కొడుకుపై అన్యాయంగా పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపించారని తీన్మార్ మల్లన్న తల్లి ఆరోపించారు. చర్లపల్లి జైలులో మల్లన్నకు ప్రాణహాని ఉందని, అక్కడ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే వారు ఉన్నారని, ఇబ్బందులకు గురిచేస్తారని చెప్పారు. జైల్లో మల్లన్నకు ఏమైనా ఈ రాష్ట్ర ప్రభుత్వాదే బాధ్యత అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న అక్రమ అరెస్టులపై గవర్నర్‌కి మెమోరాండం ఇచ్చామని స్పష్టం చేశారు. ఈ విషయంపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని తీన్మార్ మల్లన్న తల్లి చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కోసం కొట్లాడే మీడియా సంస్థలపై దాడులు జరుగుతున్నాయని గవర్నర్ కి తెలియజేశామన్నారు. మల్లన్న అరెస్టు రిమాండ్ పై విచారణకు హైకోర్టులో పిల్ దాఖలు చేశామని తెలియజేశారు. కింది కోర్టులో బెయిల్ పిటిషన్ సైతం దాఖలు చేశామన్న ఆమె.. మల్లన్నను విడుదల చేసే వరకు తమ పోరాటం ఆగదని ఓయూ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్నను మంగళవారం రోజు పోలీసులు మరోసారి అదుపులోకి తీసుకున్నారు. రాత్రి 9 గంటల సమయంలో 20 మంది పోలీసులు ఫిర్జాదిగుడాలోని మల్లన్న ఆఫీస్ లో సోదాలు చేశారు. అంతకుముందు రెండు రోజుల క్రితమే తీన్మార్ మల్లన్న కార్యాలయంపై కొందరు వ్యక్తులు దాడి చేసి.. విధ్వంసం సృష్టించగా.. ఆయన్ను అరెస్టు చేయడంపై తీవ్ర ఆందోళన నెలకొంది. దాడి ఘటనపై మేడిపల్లి పోలీసులకు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. తాను బయటకు వెళ్లిన సమయంలో వచ్చి తన కార్యాలయంపై దాడి చేశారని మల్లన్న తెలిపారు. గతంలో సైతం క్యూ న్యూస్ ఆఫీసుపై దాడులు చేసిన వారిని ఇప్పటికీ ఒక్కర్ని కూడా పోలీసులు పట్టుకోలేదని తీన్మార్ మల్లన్న తెలిపారు. చాలాసార్లు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగినా.. వార్తలు ఆగలేదన్నారు.

## వెబ్‌సైట్‌లో
# పదోతరగతి హాల్‌టిక్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)
అనుమతిస్తామని బోర్డు ప్రకటించింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక రోజు ముందే తమ పరీక్షా కేంద్రానికి వెళ్లి అడ్రస్ సరి చూసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాలకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9030282993 కు ఫోన్ చేయాలని కోరింది. ఏప్రిల్ 3న పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 11తో ప్రధాన పరీక్షలు, 13న ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. ఏప్రిల్ 3న ఫస్ట్ లాంగ్వేజ్, 4న సెకండ్ లాంగ్వేజ్, 6న ఇంగ్లిష్, 8న మ్యాథ్స్, 10న సైన్స్ (ఫిజిక్స్, బయాలజీ), 11న సోషల్ స్టడీస్, 12న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులు, 13 ఓరియంటెల్ పేపర్-2 పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. అయితే సైన్స్ పరీక్షను మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ సారి పదో తరగతి పరీక్షల్లో భాగంగా మల్టీపుల్ చాయిస్ ప్రశ్నాపత్రం రాసేందుకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఇవ్వనున్నారు. గతంలో బిట్ పేపర్‌కు 30 నిమిషాల సమయం ఇచ్చేవారు. ప్రస్తుతం దాన్ని 15 నిమిషాలకు కుదించారు. పరీక్ష ఆఖర్లో మల్టీపుల్ చాయిస్ ప్రశ్నల పత్రాన్ని ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు చివరి15 నిమిషాల్లోనే దానికి సమాధానాలు రాయాలని సూచించారు. 15 నిమిషాల్లోనే విద్యార్థులు 10 మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది.

## మోడీ ఇంటిపేరుపై
# రాహుల్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)
ఇంటిపేరు మోదీయే ఎందుకంటూ..? ఆయన ప్రశ్నించారు. దీనిపై గుజరాత్ బీజేపీ నేతలు కోర్టుకు వెళ్లారు. రాహుల్‌పై పరువునష్టం కేసు వేశారు. ఈ కేసులో నేడు విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చింది. ఈ మేరకు రాహుల్‌కు రెండేండ్ల జైలు శిక్ష విధించింది. ప్రధాని మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ విషయంపై ఆయన మొదటిసారి స్పందించారు. తన మతమనేది సత్యం, అహింసపై ఆధారపడిందని, సత్యమే తన దేవుడని, అహింసే దానిని పొందే సాధనమనే మహాత్మా గాంధీ కోట్ ను రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ, ప్రధాని ఇంటి పేరుపై తీవ్ర కామెంట్లు చేశారు. దేశంలోని దొంగలందరి ఇంటి పేర్లు మోడీ అనే ఎందుకు ఉంటాయంటూ ఆయన అప్పట్లో అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్ మోడీ రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు వేశారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన సూరత్ కోర్టు.. తాజాగా ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ వెంటనే 30 రోజుల బెయిల్ ను మంజూరు చేసింది.

# పంట నష్టపోయిన రైతులకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)
గాలివానతో వేల ఎకరాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. దీంతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రామాపురాన్ని సందర్శించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి, అకాల వర్షాలతో పాడైన వరి, మొక్కజొన్న, మామిడి పంటలను ఆయన పరిశీలించారు. మొత్తం 79 వేల ఎకరాల్లో వరిపంట నష్టానికి గురైందని సీఎం కేసీఆర్ తెలిపారు. గాలివానతో రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం వాటిల్లిందన్న ఆయన.. రైతులు నిరాశకు గురికావల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. పంట నష్టపరిహారంపై గతంలో కేంద్రానికి నివేదికలు పంపినా నష్టపరిహారం ఇవ్వలేదని.. ఈ విషయంలో కేంద్రానికి ఎలాంటి రిపోర్ట్స్ పంపబోమని సీఎం స్పష్టం చేశారు. తమ రైతులను తామే ఆదుకుంటామన్నారు. దేశంలోనే మొదటిసారి సహాయ పునరావాస చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.
గాలివాన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మొక్కజొన్న 1,29,446, వరి 72,709 మామిడి 8,865, ఇతర పంటలు అన్ని కలిసి 17,238 ఎకరాల్లో నష్టం జరిగిందని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దానివల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారు. అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే మూర్ఖులు ఇప్పటికీ చాలామంది ఉన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లలో ఆర్థికవేత్తలు కూడా ఉన్నారు. కానీ మేం గర్వంగా చెబుతున్నాం.. ఇవాళ తెలంగాణ భారతదేశంలోనే నంబర్‌వన్‌గా ఉంది. మహారాష్ట్ర,



గుజరాత్, తమిళనాడు, కంటే కూడా అత్యధికంగా తలసరి ఆదాయం రూ. 3,05,000తో ఉంది. జీఎస్‌డీపీ పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుంది. జీఎస్‌డీపీ పెరుగుదలతో వ్యవసాయం పాత్రే అధికంగా ఉంది. కొన్ని సందర్భాల్లో ఈ వాటా 21 శాతం ఉంది. యావరేజ్‌గా 16 శాతం వరకు ఉంది. అని సీఎం కేసీఆర్ తెలిపారు. అద్భుతమైన వ్యవసాయం రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని..



ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు ఏవిధంగా నిరాశకు గురికావద్దు.. ప్రభుత్వం అండదండగా ఉంటుందని తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు. దేశంలో ఓ పద్ధతి, పాడు లేదు. ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప రైతులకు లాభం చేసే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవు. పాత ప్రభుత్వాలు అంతే.. ఇప్పుడు కూడా అంతే.. చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. వాళ్లకు చెప్పినా లాభం లేకుండా ఉంది. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలి. ఇప్పుడు ఒక డ్రామా నడుస్తోంది. మేం రాసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కమిటీ ఎప్పుడొస్తుందో రిపోర్టు ఎప్పుడిస్తాడో ఆ దేవుడికే ఎరుక. దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్టుగా ఆర్నెల్ల దాకా రూపాయి రాదు. ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉంది. వాళ్లకు రాజకీయాలు తప్ప ప్రజల్లేరు.. రైతులు లేరు. అందుకే కేంద్రానికి నివేదిక పంపాలని అనుకోవట్లేదు. గతంలో పంపిన దానికే రూపాయి ఇవ్వలేదు కాబట్టి నిరసనగా ఇప్పుడు నివేదిక పంపాలని అనుకోవడం లేదు. భగవంతుడు తెలంగాణకు ఆర్థికశక్తి ఇచ్చిండు కాబట్టి మా రైతులను మేమేకాపాడుకుంటాం. వంద శాతం మేమే ఆదుకుంటాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మహాద్భాగ్యం.. మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333 ప్రకటించారు. వరి చేళ్లకు 5400, మామిడి తోటలకు 7200 ఇస్తామని స్కీంలో ఉంది. ఇది ఏ మూలకు సరిపోదు. కాబట్టి రైతులను మేమే ఆదుకుంటాం. అని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్లు, వాటర్ సెస్ బకాయి రద్దు చేసి రైతులను ఆదుకుంటే వ్యవసాయం బాగుపడుతుంది. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదు కాబట్టి ఈ రంగాన్ని నిర్వీర్యం కానివ్వం. ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన ప్పుడు నిరాశపడొద్దు. ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది. దీన్ని నష్టపరిహారం అంటారు. కానీ వీటిని సహాయ పునరావాస చర్యలు అని అంటారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవరూ ఇయ్యలేరు. రైతులు మళ్లీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయసహకారాలు అందించాలి. అందుకే ఎకరానికి 10వేలు ఇండియాలో తొలిసారిగా ప్రకటిస్తున్నా. వెంటనే వీటిని అందజేస్తారు. స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కౌలు రైతులను కూడా ఆదుకుంటాం. ఇచ్చే డబ్బు నేరుగా రైతులకు ఇవ్వకుండా.. వాళ్లను పిలిపించి కౌలు రైతులను కూడా ఆదుకునేలా ఆదేశాలిస్తాం. ఎట్టి పరిస్థితుల్లో నిరాశపడొద్దు. జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా.. భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో పోవాలి. ఎట్టిపరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దు. అని రైతుల్లో భరోసా నింపారు. తొలుత ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలకు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. ముందుగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను హెలికాప్టర్ నుంచే పరిశీలించారు. అనంతరం గార్లపాడు మార్గంలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. రావినూతల శివారులోని మొక్కజొన్న రైతులతో పంట నష్టంపై ఆరా తీశారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశారు..ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట మంత్రులు నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, రైతుబంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలకు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. ముందుగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను హెలికాప్టర్ నుంచే పరిశీలించారు. అనంతరం రావినూతల పంట పొలాల్లో దిగి పంట నష్టం గురించి అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన అనంతరం మహబూబాబాద్ జిల్లాకు సీఎం కేసీఆర్ వెళ్లనున్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం రెడ్డికుంటతండాకు చేరుకుని దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ పరిశీలిస్తారు. రెడ్డికుంట తండా నుంచి వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం అడవి రంగాపురం వెళ్లి అక్కడి పరిసర గ్రామాల్లో వడగండ్ల వానతో దెబ్బ తిన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

# డాక్టర్ లింగంపల్లి రామచంద్రకు ప్రతిభా పురస్కారం

### ఎంపిక పట్ల జనగామ కళా సాహితి సంస్థల హర్షం

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** పొట్టిశ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం వార్షిక ప్రతిభా పురస్కారాల్లో కవి సౌజన్య, వ్యాసాల వ్యాసుడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర ను ఎంపిక చేయడం పట్ల జనగామ జిల్లా కళా, సాహిత్య సంస్థ హర్షం ప్రకటించాయి. ఈ మేరకు బుధవారం నాడు సంస్థలు సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశ్వవిద్యాలయం వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న ప్రతిభావంతుల్లో సాహిత్య విమర్శ రంగంలో రామచంద్రను ఎంపిక చేశారని, ప్రభావితమైన సాహిత్య సేద్యం చేస్తున్న ఆయన కృషిని శ్లాఘించించారు. జనగామ జిల్లా వెల్దిలో జన్మించిన రామచంద్ర కు పురస్కారం ప్రకటన పట్ల హర్షం ప్రకటించారు. హర్షం ప్రకటించిన వారిలో సోమనాథ కళాపీఠం పాలకుర్తి, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, తెలంగాణ సాహితీ



సాంబరాజు యాదగిరి, జి.వై. గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, తెలంగాణ రచయితల సంఘం పానుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, పోతన సాహిత్య కళా వేదిక మాన్యపు భుజేందర్, బమ్మెర పోతన సాహిత్య వేదిక మాచర్ల బిక్షపతి, విశ్వంభర సాహితీ సంస్థ రేణుకుంట్ల మురళీ, బహుజన సాహిత్య సాంస్కృతిక సంస్థ నక్క సురేష్, చిలుమోజు సాయికిరణ్, డా. వేముల సదానందం తదితరులు ఉన్నారు.

# పోషకాహారం విలువలపై అవగాహన కార్యక్రమం

**లింగాలఘనపురం మార్చి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందార గ్రామంలోని 1,2,3,4 అంగన్వాడీ కేంద్రాల వద్ద పోషకాహారం



విలువలు, అవి లోపిస్తే కలిగే లోపాల గురించి తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు కిషోరా బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు ఉమారాణీ , ఏలేంద్ర, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ భవిత

**డాక్టర్ పి. సుగుణాకర్ రాజు**

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** నేటి విద్యార్థులే రేపటి దేశభవిత అని జనగామ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. గురువారం జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పల్లా యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ రవి ఆద్వర్యంలో పదవ తరగతి అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు,



స్కేల్స్ అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.... విద్యార్థులు తమ భవిష్యత్తును ఎంతో అందంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ వారందరూ ఎటువంటి భయం బెరుకు లేకుండా బాగా చదివి మంచిగా ఎగ్జామ్స్ రాసి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్, టీచర్లు పల్లా యూత్ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ రవి, నాయకులు ఆసర్ల సుభాష్, అనిల్, హరీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**భీమదేవరపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** మండలంలోని గాంధీనగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ సుధీర్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలందరూ కంటికి సంబంధించిన వ్యాధులను దగ్గర చూపు, దూరం చూపు వంటి సమస్యలను ప్రజలకు దూరం చేయాలనే ఉద్దేశంతో ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని




చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వారికి ఉన్న కంటి సమస్యలను తీర్చుకోవాలని అన్నారు. గాంధీనగర్ గ్రామం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ రాజయ్య, ఉప సర్పంచ్ అన్నపురం శ్రీనివాస్, భీమదేవరపల్లి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పీటిసి వంగ రవీందర్, మాణిక్య పూర్ సర్పంచ్ వేల్పుల రవీందర్, మాణిక్యపూర్ ఎంపీటీసీ గోపి శర్మ, వార్డు సభ్యులు తాళ్లపల్లి కుమారస్వామి, అనిల్, మాదం సుమన్, తూముల రజిత, బుర్ర చైతన్య, మెడికల్ ఆఫీసర్ రెహమాన్, ఎంపీడీవో భాస్కర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసంను జరుపుకోవాలి

- **జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ భాస్కర్ సూచన**

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పండుగ ఏర్పాట్లపై పోలీస్, మున్సిపల్ అలాగే వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు తో కలెక్టర్, ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి వివిధ శాఖల అధికారుల కు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా సానిటేషన్ పనులు చేయాలని త్రాగునీరు అందుబాటులో ఉంచాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు అని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ఎస్పీ మాట్లాడుతూ.... పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవలని, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకగా జిల్లా వుందని జిల్లా పరిధిలో అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు, రంజాన్ పండుగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన




చర్యలు చేపట్టడం తో పాటు నమాజ్ టైంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు మాట్లాడుతూ.... కలెక్టర్, ఎస్పీఆదేశాలను వారు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమ వంతు సహకాహారం అందజేయడంతో పాటు, అన్ని మతాలవారితో తమ పండుగను కల్సి శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుంటామని హామీని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్, డీఎస్పీలు ప్రకాష్, రవీంద్రారెడ్డి వివిధ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**భీమదేవరపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొన్నట్లు ఎస్ఐ నిలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టుకున్న టిఎస్ 03 ఎఫ్డి 9853/9854 నెంబర్ గల వాహనం ఇల్లందుల కుమారస్వామి, టిఎస్ 03ఎఫ్డి 1650 గల వాహనం దప్పు రవి లకు చెందిన ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల పై యజమానులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించి మండల పరిధిలో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమ ఇసుక తరలింపునకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందిస్తే ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు చేపడతామని తెలిపారు.వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఇకనుండి ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై డ్రైవర్ లైసెన్స్ రద్దు చేసి వాహనాలను బయటికి రాకుండా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని, నెంబర్ లేకుండా, నెంబర్ సరిగా లేకుండా, తప్పుడు నెంబర్ వేసి నడిపిన నేరుగా కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.



మోటర్ సైకిల్ నడుపుతున్నవారు తప్పనిసరిగా హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్, బండి పేపర్స్ తప్పనిసరిగా పోలీసులు తనిఖీ చేసినప్పుడు పత్రాలు చూపించాలని లేనియెడల మోటార్ వాహనాల చట్టం క్రింద కేసులు నమోదు చేస్తామని వెళ్ళడించారు. ఇట్టి నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జనగామలో అలరించిన కవి గాయక సమ్మేళనం

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పట్టణంలోని గణేష్ వాడలో కవులు కళాకారుల ఐక్యవేదిక సౌజన్యంతో 9 కళా,సాహితీ సంస్థలు సంయుక్తంగా ఉగాది పర్వదినం, ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన కవి గాయక సమ్మేళనం ప్రజలను అలరించింది. జనగామ బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, ప్రజా వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపకులు, కవి, గాయకులు రేణుకుంట్ల మురళి, బహుజన సాహిత్య, సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు, కవి, గాయకులు నక్క సురేష్, తెలంగాణ సాహితి జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి అతిథులుగా పాల్గొని కదిలేది కదిలించేది, చైతన్యం, అవగాహన, ఆనందం, సంతోషం కలిగించేది కళలు, సాహిత్యమని కొనియాడారు. జిల్లావ్యాప్తంగా సుమారు 65 మంది కవి,గాయకులు కవితలు వినిపించారు. గాయకులు పల్లె పాటలు, సందేశాత్మకమైన గేయాలను అలపించారు. అలాగే పద్యాలు, మ్యాజిక్ షో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలు గా కవి,కళాకారులు జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, గజవెల్లి ప్రతాప్, చిలుమోజు సాయికిరణ్ వ్యవహరిస్తారు. కవయిత్రి కొట్టె శ్రీలత స్వాగతం పలికారు. జనగామ రచయితల సంఘం, జి.వై. గిరి ఫౌండేషన్, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీశ్రీ కళావేదిక, బమ్మెర పోతన సాహిత్య సంస్థ, విశ్వంభర



సాహిత్య సంస్థ, బహుజన సాహిత్య సాంస్కృతిక సంస్థ, శ్రీశ్రీ కళావేదిక యువజన విభాగం, రాగసుదా జానపద సాంస్కృతిక కళా సంస్థ, సంయుక్త ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అనంతరం కవి,గాయకులను ఘనంగా సత్కరించారు.

# కోరుట్ల లిటిల్ జీనియస్ హైస్కూల్ టెన్త్ క్లాస్ వీడ్కోలు హంగామా

**కోరుట్ల మార్చి 23 (ప్రజామంటలు):** పట్టణంలో లిటిల్ జీనియస్ ఉన్నత పాఠశాల పదో తరగతి వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కోరుట్ల ప్రథమ పౌరురాలు అన్నం లావణ్య, వక్తలు మురళి మనోహరా చారి మరియు డా :వేముల సునీత మాట్లాడుతూ పాఠశాల విద్య అనేది జీవితంలో గుర్తింపుగా నిలిచిపోతుందని . విద్యార్థులు క్రమశిక్షణగా చదివి పాఠశాలకు మరియు కోరుట్ల పట్టణానికి కీర్తి ప్రఖ్యాతలు తేవాలని ప్రణాళిక బద్ధంగా చదువుతూ.... మంచి ఫలితాలు సాధించాలని ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకుంటూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ.... క్రమశిక్షణతో నాణ్యమైన విద్యనందిస్తూ ఉన్నత శిఖరాలు చేరేలా బోధన సాగిస్తున్నా మన్నారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్స్ యాటం పద్మ, బట్టు రాధిక, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నీలి వాసవి, రిటైర్డ్ ఇంజనీర్ వేముల లక్ష్మీపతి, పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు,



పాఠశాల ప్రిన్సిపల్స్ కే. రాధాకృష్ణ, కే. వినోద, జి. మమత, పిటిఏ ప్రెసిడెంట్ నరేష్ మరియు అకాడమిక్ అడ్వైజర్స్ కే శంకర్ పాల్గొన్నారు.

# సూరారం శివాలయంలో పంచాంగ శ్రవణం

**ఎల్కతుర్తి మార్చి 22 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో సిద్ధాంతి గణేష్ అయ్యగారు గ్రామ ప్రజలకు పంచాంగం చూసి రాసులు ఆదాయం ఖర్చులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గుండేటి సతీష్, ఉప సర్పంచ్ సంకీర్తన ప్రహ్లాదరావు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్ రావు, హింగే శివాజీ పుల్లారావు, మేకల కొమురయ్య ప్రభాకర్ రావు, లింగయ్య వార్డు సభ్యులు వోల్లాల మాధవరావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల బాబు, శ్రీపతి రావు, దూలం సుధాకర్, వేముల సమ్మయ్య, భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రు. 50 వేల నష్టపరిహారం అందించాలి

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రు. 50 వేల పంట నష్టపరిహారం అందించాలని



సిపిఎం జిల్లా కార్యదర్శి మాకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఏ.వో. కి వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, నాయకులు మంగ బీరయ్య, పోత్కనూరి కనకాచారి పాల్గొన్నారు.



డా. షేక్ చాంద్ పాషా ఎన్ఆర్ఐ కన్వీనర్ గా ఎంపిక అయి, బాధితులకు సహాయం చేస్తున్న పని తీరుని మెచ్చుకుని ముంబయి మేయర్ హాల్ భవనంలో పూలమాల వేసి సత్కరించి అభినందించిన విశ్వరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గ్రాండ్ సన్, భీమ్ రావ్ యస్వంత్ అంబేద్కర్. వారితో పాటు పాల్గొన్న వారి సతీమణి దర్శన, ప్రపంచ శాంతి దూత సుధీర్ తారే, సినీ సింగర్ చంద్రకళ సింగ్



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక అయినందున అవార్డు తీసుకున్న సర్పంచ్ గడ్డం సరోజన మల్లారెడ్డి. ప్రధానం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చేర్పర్సన్ దావ వసంత. పాల్గొన్న సెక్రెటరీ సురేశ్, ఎంపిపి పాలెపు రాజేంద్ర ప్రసాద్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు. శుభాకాంక్షలు తెలిపిన గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి, జలందర్ రెడ్డి, ఇతరులు



గర్జించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయులకు నివాళులు అర్పించిన బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకూరి శ్రీహరి, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి



బీర్ పూర్ మండలం తాళ్ళ ధర్మారం జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక అయినందున సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి కి అవార్డు ప్రధానం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చేర్పర్సన్ దావ వసంత. శుభాకాంక్షలు తెలిపిన నర్సింగాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి.

# పాక్ ప్రేరేపిత ఖలిస్తాన్!

పాక్ ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నది.. తినడానికి తిండిలేని దుస్థితిలో అక్కడి ప్రజలు ఉన్నారు. పెట్రో ధరలు అందుబాటులో లేవు. పన్నుల భారంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఉగ్రవాదం కారణంగా ఆ దేశాన్ని చేర దీయడానికి ఇస్లామిక్ దేశాలు కూడా ముందుకు రావడం లేదు. అంతర్గత సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోంది.ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటుకు సిద్దంగా ఉన్నారు. అయినా ఆ దేశ పాలకుల బుద్ధి మారడం లేదు. వంకర బుద్ధిని వదులుకోవడం లేదు. ప్రపంచంలో ఓ మంచి దేశంగా ఎదగాలన్న ఆకాంక్షను ప్రదర్శించడం లేదు. భారత్ నుంచి విడివడి ప్రత్యేక ఇస్లామిక్ దేశంగా అవతిరించిన పాక్ ఆదినుంచి భారత్‌కు పక్కలె బల్లెంలా.. తయారయ్యింది. నిరంతరం ఉగ్రవాదులను పెంచి పోషిస్తోంది. ఆ ఉగ్రవాదానికి తాను బూడిద వుతున్నా పట్టించు కోకుండా భారత్‌ను దెబ్బతీసే ప్రయత్నంలో తలవంచడం లేదు. కాశ్మీర్లోఓ చిచ్చు పెట్టి అక్కడి ప్రజలను బలవంతం మతమార్పిళ్లతో రాక్షసకాండ సాగించింది. దీనికితోడు ఆనాటి మన పాలకులు కాశ్మీర్ పట్ల అవలంబించిన విధానంతో పరిస్థితి పూర్తిగా దెబ్బతింది. ఈ క్రమంలో తాజాగా అక్కడ మళ్లీ పూర్వ వైభవం చాటుకునే అవకాశం వస్తోంది. దీనిని పాక్, ఐఎస్‌ఐలు జీర్ణించుకోలేక పోతున్నాయి. కాశ్మీర్ లో ఇక ఉగ్రవాదులను ప్రయోగించడం కుదరకపోవడంతో పంజాబ్‌ను తమ కార్యక్షేత్రంగా ఎంచుకుంది. ఖలిస్తాన్ ఉగ్రవాదులను చేరదీసి వారికి ఆశ్రయం ఇస్తోంది. నిజానికి నిరంతరాయంగా ఉగ్రవాదులను ఉత్పత్తి చేసే కేంద్రంగా పాక్ దశాబ్దాలుగా కొనసాగుతోంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం దొరికినా వదులుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పాక్ దుర్నీతిని భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నా.. దాని ప్రవర్తనలో మార్పు రావడం లేదనడానికి అమృతపాల్ సింగ్ కథే తాజా ఉదాహరణ. పాక్ ఐఎస్‌ఐ ప్రోద్బలం..శిక్షణతో రాటుదేలని అమృతపాల్ సింగ్ భారత్‌లో మళ్లీ ఖలిస్తాన్ ఉద్యమానికి ఊపిరిపోయాలని ప్రయత్నించి భంగపడ్డాడు. పోలీసుల కన్నుగప్పి పారిపోయాడు. దీప్‌సిద్దూ అనే నటుడు 2022 ఫిబ్రవరిలో మరణించాడు. 'వారిస్ పంజాబ్ దే' అనే సంస్థను ఇతడు స్థాపిస్తే ఇపుడు అమృత్‌పాల్ దాన్ని నడిపిస్తు న్నాడు. కేంద్రప్రభుత్వం సాగు చట్టాలు తేగా.. పంజాబ్, హర్యానా, యూపీలోని రైతులు వీటిని వ్యతిరేకించారు. వారి వెనుక ఉన్న శక్తులు మెల్లగా బయటకు వచ్చాయి. దశాబ్దాలుగా బీజేపీతో కలిసి ఉన్న అకాలీదళ్ పార్టీ రైతు ఉద్యమం కారణంగా విడిపోయింది. పంజాబ్ సీనియర్ కాంగ్రెస్ నేత అమరీందర్‌సింగ్ సొంత కుంపటి పెట్టుకుని, తర్వాత బీజేపీలో కలిసిపోయాడు. కాంగ్రెస్ చరణ్‌జిత్‌సింగ్ చన్నీని ముఖ్యమంత్రిగా చేస్తే అతను జనవరి 2022లో పంజాబ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీకి సరైన భద్రత కల్పించ కుండా 20 నిమిషాల పాటు అత్యంత ప్రమాదకర పరిస్థితి కల్పించాడు. ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైంది. కానీ ఆప్ అక్కడ అధికారంలోకి వచ్చింది. అయితే అక్కడ ఆప్ డబ్బు ఎంత ఖర్చుపెట్టిందనే




డొంక లాగితేనే ఇప్పుడు తెలంగాణలో కూడా చర్చ జరుగుతున్న మద్యం కుంభకోణం బయటకు వచ్చింది. అమృత్‌పాల్ భారత ప్రజాస్వామ్య దేశానికి సవాల్ విసరడం వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు అన్న కూపీని లాగుతున్నారు. ఖలిస్తాన్ ఉద్యమాన్ని ఇప్పుడు తీవ్రవాద ధోరణులున్న వ్యక్తులు నడుపుతున్నారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో భింద్రన్‌వాలేతో అంతమైపోయిందనుకొన్న 'ఖలిస్తాన్' ఉద్యమం మళ్లీ సరికొత్త రూపంలో భారత్‌ను ఇబ్బంది పెట్టేలా పాక్ పథక రచన చేస్తుందని తాజా వ్యవహారాలు రుజువు చేస్తున్నాయి. ఇందిర హయాంలో భింద్రన్‌వాలేను తుదముట్టించాక ఉగ్రవాదం సద్దుమణిగింది. రాజీవ్ హయాంలో లోంగోవాలతో ఒప్పం దంతో మరింత దారికి వచ్చింది. నేటి వరకు ఇప్పుడు అంతా సవ్యంగా సాగుతున్నదనుకుంటున్న తరుణంలో ఇప్పుడు కొత్త మూలాలు బయటకు వస్తున్నాయి. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చాక పట్టపగ్గాలు లేకుండా పోయిన భారత వ్యతిరేక శక్తులు అక్కడ హల్‌చల్ చేస్తుంటే మరోవైపు విదేశాల్లో వీరు చాలా చురకుగా ఉన్నారు. ఖలిస్తానీల పేరుతో ఈ వారం పదిరోజుల్లో బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో తీవ్రవాదశక్తులు భారత వ్యతిరేక తను ప్రదర్శిస్తున్నాయి. రైతుఉద్యమం ముసుగులో ఖలిస్తాన్ ఉగ్రవాదులు ప్రవేశించారని భారత ప్రభుత్వం అనుమానించింది. దానిని గట్టిగా ఢీకొనడంతో పాటు..సాగుచట్టాల రద్దుతో వీరంతా తోకముడిచారు. తాజా ఐఎస్‌ఐ ఉచ్చులో పడ్డ అమృత పాల్ సింగ్ ఇక్కడ చిచ్చు పెట్టే ప్రయత్నం చేయబోయాడు. భింద్రన్‌వాలే లాగ ఎదగాలని చూసాడు. ఇటీవల పంజాబ్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసిన ఘటన తర్వాత అతను ప్రధానంగా వార్తల్లోకి ఎక్కాడు. తన బంధువుల సహకారంతో అరబ్ దేశాలకు వెళ్లి భారీ వాహనాల డ్రైవర్ గా పనిచేసిన అమృత్‌పాల్ ఇటీవల భారత్‌లో ఖలిస్తానీ ఉద్యమనేతగా కనిపించడం వెనుక ఐఎస్‌ఐ పాత్ర ఉందని, వారి ప్రోద్బలంతో జార్జియాలో శిఓణ పొందాడని గుర్తించారు. 'వారిస్ పంజాబ్ దే' అన్న సంస్థను నడిపిస్తున్న ఈ యువకుడు ఒక్కసారిగా దేశంలోని అన్ని ఛానళ్లలో మాట్లాడేటంత ప్రాచుర్యం పొందడం వెనక కుట్ర దాగి ఉంది.

ఇందిరగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఖలిస్తానీ ఉద్యమాన్ని అణచేందుకు ప్రభుత్వం 1984లో స్వర్ణ దేవాలయంలో 'ఆపరేషన్ బ్లూ స్టార్' చేపట్టి, భింద్రన్‌వాలేను తుదముట్టించింది. ఆ తర్వాతి కాలంలో ప్రధాని ఇందిరను, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌లను ఖలిస్తానీలు హతమార్చారు. ఇప్పుడు ఈ అమృతపాల్ కూడా తనకుతానుగా భింద్రన్‌వాలేతో పోల్చుకుంటూ...ఇందిరకు పట్టిన గతే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకూ పడుతుందని హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తే అతను దొరికినట్టే దొరికి తప్పించుకోవడం, ఆ వెనువెంటనే లండన్‌లోని భారత్ హైకమిషనర్ కార్యాలయంపై త్రివర్ణపతాకం తొలగించి ఖలిస్తానీ పతాకావిష్కరణ చేయడం అంతా చకచకా జరిగి పోయింది. ఇలా సంచలనాలు సృష్టించడంలో పాక్ ఐఎస్‌ఐ వెనకవుండి కథ నడిపస్తోందన్న రహస్యం బహిర్గతం అయ్యింది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## తాత - మనుమడు

హాయ్ ! తాతయ్య అన్న శౌర్య మనుమడి పేగు బంధం పిలుపుకు ఆరాం కుర్చీలో ఒరిగి పుస్తకం చదువుతున్న సత్య హాయ్ రా! అని బదులిచ్చినాడు.

వయసు ఏడు పదులు ముసురుతున్న శారీరక ముగా మానసికముగా ఉల్లాసముగా ఉండడం ఆ సత్య కే చెల్లింది. ఆయనది ఒక ప్రత్యేకమైన జీవన శైలి. కవిగా ,రచయితగా , రిటైర్డ్ సైకాలోజీ ప్రొఫెసర్ గా సామాజిక కార్య కర్త గా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. నిత్య విద్యార్థి. పుస్తకాల పురుగు . సమాజములో కుళ్ళును కడిగి



పారెయ్యడములో అంది వేసిన చేయి.తన మనుమడిని తీర్చి దిద్దే పని తన కొడుకు శ్యామ్ తనకే అప్పచెప్పి నాడు. మనమడికి

ఉజ్జ్వల భవిష్యత్తు తన తండ్రి చేతిలోనే ఉందని శ్యామ్ నమ్మకం

ఏంటి ? ఎప్పుడు ఏదో ఒకటి చదువుతూనే ఉంటావు ? నీ కె వరు ఫ్రెండ్స్ లేరా? అన్నాడు

పదవ తరగతి చదువుతున్న మనుమడు

లేకేం! ఇద్దరు ప్రాణ స్నేహితులు ఉన్నారు .మొదటి ఫ్రెండ్ పుస్తకాలు ,రెండవ ఫ్రెండ్ నా ముద్దుల మనుమడు. వాడే శౌర్య అన్నాడు నవ్వుతూ

అందుకే తాతయ్యా ! నీ వంటే నా కెంతో ఇష్టం

ఒక సందేహం తాతయ్య !

ఏమిట్రా అదీ చెప్పు అన్నాడు

పుస్తకాలు మనుషులు కాదు కదా ! అవి ఫ్రెండ్స్ ఎలా అవుతాయి ?

మంచి ప్రశ్న వేశావురా! భేష్ ! అలాంటి ప్రశ్నలు వేస్తూనే ఉండాలి . నీవు ఐన్ స్టిన్ లాగా పెద్ద సైంటిస్ట్‌వు అవుతావు చెబుతా విను "" పుస్తకాల తాళ పు చెవితో విజ్ఞాన భాండాగారాలకు వేసిన తాళాలు సులభముగా తీయవచ్చు ఆ ప్రపంచాన్ని

మన ముందు పెద్ద స్క్రీన్ పై బాహుబలి సినిమా షో లాగా అద్భుతముగా ఆకర్షణీయ ముగ చూడవచ్చు.మనుషుల కన్న అవి ఎంతో మేలు చేస్తాయి. దిశ నిర్దేశం చేస్తూ జీవితాల కు దిక్సూచి లా పని చేస్తాయి. వాటితో నిమగ్నమై ఉన్న సమయములో నాకు వయసు సమయం అలసట తెలియనే తెలియదు ఇష్టమైనది కష్టం అనిపించదు కదా !

అంటే మీ బ్యాంక్ అకౌంట్లో మిలియన్స్ జ్ఞానం జమ చేస్తున్నారు అంతేనా తాతయ్యా !

అవును రా! చిన్న వాడివి అయినా నా నాడి పట్టి కరెక్ట్ గా చెప్పావు. నీవు కూడా ఏమి తక్కువ తిన్నావురా ! బాబు అన్నింటిలో ఫస్ట్ వచ్చావుగా ?

అంతా మీ చలువే తాతయ్య. మీరు చెబుతూనే ఉంటారు "ఇష్టపడి చదవాలి కాని కష్టపడి చదువద్దు "అని అందుకే శ్రద్ధ తో ఇష్ట పడి చదివి విషయాలు జీర్ణించుకుంటున్నాను.

స్వాతంత్ర దినోత్సవ సందర్భముగా మా స్కూల్ లో నిర్వహించిన ఉపన్యాస పోటీలో నాకు ప్రథమ బహుమతి రావడానికి మీరు చెప్పిన చిట్కాలే కారణం తాతయ్య అన్నాడు. నాకు స్టేజ్ పై ఎక్కి మాట్లాడాలంటే వణుకు పుట్టేది

తాతయ్యా ! ఇప్పుడు స్టేజే నాకు భయపడుతుంది అన్నాడు శౌర్య సంతోషం పట్ట లేక

ఏంటా చిదంబర రహస్యం ? అన్నాడు ముసి

ముసి గా నవ్వుతూ సత్యా

మాట్లాడే విషయాల పై పట్టు బిగించు కొని ఒక రూం లోని స్టేజీ పై నుండి మాట్లాడుతున్నట్లు ఊహించుకొని తడుము కోకుండా అనర్గళంగ ప్రసంగించాను. అలా పదే పదే అభ్యాసం చేయడము వలన నేను ఆనాడు స్టేజీ పై నిర్భయముగా మాట్లాడి ప్రథమ బహుమతి పొంది అందరి మన్ననలు పొందాను

అది మీరు చెప్పిన విజయ రహస్యమే తాతయ్యా !

పిల్లాడు తన ఉజ్జ్వల భవిష్యత్తు కు మెట్లు కడుతున్నదులకు మనసులో సంతోషించాడు.

తాతయ్య నేను ఎన్నటి నుండో ఒక ప్రశ్న అడగాలని అనుకుంటున్న ! చెప్పురా ఏంటా ! చిక్కు ప్రశ్న అన్నాడు అప్యాయముగా

మీరెప్పుడు కామన్ సెన్స్ అంటారే ! చదువు కున్న వాళ్లకు లేదని చివాట్లు పెడుతుంటారే ! ఇంతకు కామన్ సెన్స్ అంటే ఏంటి తాతయ్యా !

బిలియన్స్ విలువ గల ప్రశ్న వేశావురా ! బాబు అని మెచ్చుకున్నాడు.

నీ లాంటి ప్రశ్న సర్ ఐజాక్ న్యూటన్ కు కూడా ఉద్భవించింది. ఆయన ఆపిల్ చెట్టు కింద ఉన్నప్పుడు ఆపిల్ కింద పడితే ఎందుకు కింద పడింది ? అనే ప్రశ్న ఆయన మెదడులో తొలచేసింది. ఆయన తార్కిక ఆలోచన భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని తెలుసుకోవడానికి దారి తీసింది. ఆ ప్రశ్నే లేకుంటే విజ్ఞానం విలసిల్లేనా ! ఇంతకు కామన్ సెన్స్ అంటే అన్ని సబ్జెక్ట్ లలో వందకు వంద మార్కులు తెచ్చుకుంటే పట్టాలు పుచ్చుకుంటే వచ్చేది కాదురా బాబు .దానితో పాటు తార్కికంగా ఆలోచించాలి. సమస్యకు పరిష్కారం చూపాలి సాధారణంగా తనకు తాను ప్రశ్నించు కుంటే సత్యాన్వేషణ కు దారి చూపెడుతుంది. అది లేకనే ప్రపంచ యుద్దాలు జరిగినాయి .ప్రకృతి విపత్తులకు మానవాళి వినాశనానికి కారణం అయింది కేవలం మనిషికి కామన్ సెన్స్ లేక పోవడమే ! వ్యక్తి గత పరిశుభ్రత నుండి పంచభూతాల కాలుష్యం వరకు కామన్ సెన్స్ తో ముడి పడి ఉంది. ఎవరి జీవితం వారి చేతిలోనే. అదే కామన్ సెన్స్.

తాతయ్య మీరు చెబుతుంటే ఇంకా వినాలని అన్పిస్తుంది. చిన్న విషయం పెద్దగా చేసుకుంటూ మనిషి సమస్యలు సృష్టించు కొంటున్నాడు కామన్ సెన్స్ ఉపయోగించడం లేదు. భలే గుంది తాతయ్యా చాలా విషయాలు చెప్పారు. ఉపాధ్యాయుల చెప్పనివి ఎన్నో విషయాలు చెప్పారు తాతయ్యా ! మళ్లీ రేపు మీకు కలసి ఇంకా బోలెడన్ని విషయాలు నేర్చుకుంటా .

- పూసాల సత్యనారాయణ
9000792400

## కఠోర నియమాలు... రంజాన్ దీక్షలు

పండగ, పర్వం అంటే శుభవేళ, ఉత్సాహంగా జరుపుకునే ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మానవ జీవన స్రవంతిలో భాగమై, జాతీయతకు, సామూహిక జీవన విధానానికి, సంస్కృతి వికాసానికి దోహదపడుతున్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినది



అయినా సరే, దాని వెనుక ఒక సందేశం, ఒక శాస్త్రీయత, ఒక సదాచారం దాగి ఉంటాయి. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లిములు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లిములు చాంద్రమానం క్యాలెండర్ ను అనుసరిస్తారు. చాంద్రమాన అనుసరణీయ, ఇస్లామీయ క్యాలెండర్ తొమ్మిదవ నెల రంజాన్. క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం.

ముస్లిం సోదరులకు పరమ పవిత్రమైన రంజాన్ నెల సందర్భంగా, నెల రోజుల పాటు నిర్వహించనున్న ఉపవాస దీక్షలు... కఠోర నియమాలకు, దీక్షా దక్షతలకు ప్రబల నిదర్శనాలు.

దివ్య ఖురాన్ అవతరించిన నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాస వ్రతం. ఉపవాసాన్ని "పార్సీ" భాషలో "రోజా" అంటారు. పరమ పవిత్రంగా ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాస దీక్ష కంకణులైన ధార్మికులు, భక్తి శ్రద్ధలతో అన్ని అలవాట్లకు దూరంగా ఉంటూ, నెల రోజులు దీక్షలో నిమగ్నమై ఉంటారు. "రంజాన్" పండగ పేరు కాదు. నెల పేరు. "రంజ్" అనగా కాలుట (జ్వలించుట) ఉపవాసము చేయుటచే, మను షులుచేయు పాపమును కాలి పోవునని భావము. నెల అంతయు, ఉదయం నుండి సూర్యా స్తమయం వరకు ఉపవాసం ఉండి, రోజా పాటిస్తూ రోజుకు 5 సార్లు నమాజ్ పఠిస్తూ, మసీదులలో ఎక్కువ సమయం గడుపుతారు. ఐదు సార్లు చేసే నమాజులు.....ఫజర్

(సూర్యోదయమునకు పూర్వము) జూహర్ ( మధ్యాహ్నం తర్వాత) అసర్ ( సూర్యాస్త మయానికి పూర్వము) మగరీబ్ (సూర్య సమయానికి ముందు చీకటి పడ్డాక) ఇషా (అర్ధరాత్రికి ముందు చేయాల్సిన సమాజులు. ఈ నెలలో రాత్రి చేయు ప్రత్యేక ప్రార్థనలు "తరావీహ్" అంటారు. నెలలో ఖురాన్ ను పూర్తిగా పఠిస్తారు. ముస్లి సిద్ధాంతాలను విశ్వసించి పాటిస్తారు. ఆయన దూతలను హృదయ పూర్వకంగా విశ్వసించడం, రోజు 5 సార్లు నమాజు నమాజు పఠించడం, పూర్తిగా ఉపవాస దీక్షను పాటించడం, పేదలకు దానం చేయడం మక్కా యాత్ర చేయడం, ప్రధాన సిద్ధాంతాలు. రోజా లో ఉండగా ఉమ్మిని మింగ రాదు. బీడీ, సిగరెట్ లాంటివి కాల్చడం చేయరాదు. మద్యం సేవించ రాదు. మందులు తీసుకొనరాదు. చాడీలు చెప్పుట, ఇతరులను దుర్భాషలాడడం, అబద్ధం చెప్పుట, చెడు పనులు చేయుట నిషిద్దాలు, వీటిని పాటించ కుంటే, అల్లాహ్ దృష్టిలో తాను చేసిన వ్రతమునకు విలువ ఉండదు. బీదలకు సహాయం చేసి, వారి నుం దీవెనలు పొందాలి. సూర్యోదయానికి ముందు తినే ఆహారాన్ని "సహరీ" అంటారు. సూర్యాస్తమయం తర్వాత ఖర్జూరపు పండు గాని ఇతర ఫలాలను తీసుకోవడాన్ని "ఆఫ్తారీ" అంటారు. రంజాన్ మాసంలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులు, సంపన్నులైన వారు. రంజాన్ నెలలో పేదలను ఆదుకోవాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి, నిర్ణీత మొత్తాన్ని, పేదలకు దానం చేయడాన్ని "జకాత్" అంటారు. దీనిని పేదల "ఆర్థిక హక్కు"గా పేర్కొంటారు. దీని ప్రకారం. ప్రతి సంవత్సరాంతంలో మిగిలిన, తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాది ఏవైనా, నిరుపేదలకు దానం ఇస్తారు. పేద వారు కూడా అందరితో పాటు పండుగను. జరుపుకోవడానికి, సంతోషంగా పాలుపంచుకు నేందుకు "జకాత్" ఎంతగానో ఉపయోగ పడుతుంది.

ఈద్ అసలు పేరు "ఈద్ – ఉద్– ఫితర్". ఫితర్ అంటే దానము.

జకాత్‌తో పాటు 'ఫిత్రా దానానికి" రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటలా తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు, అభాగ్యులకు, పండగ సందర్భంలో దానం చేయాలని, ఇస్లాం మతం బోధిస్తోంది. "ఫిత్రా దానం" అని పిలుస్తారు. ఉపవాస వ్రతాలు విజయవంతం కావడానికి, దేవుని పట్ల కృతజ్ఞతగా, పేదలకు ఫిత్రా దానం చేయడం.

ఫిత్రా దానాన్ని విధిగా నియ మించడానికి కారణం, ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు భావనలు, తలంపులు, ఆలోచనలు, నోటి నుండి వెలువడే అసత్యాలు, అనాలోచిత పొరపాటు, అన్నీ క్షమించ బడతాయని, మహమ్మద్ అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ ఉవాచ. రంజాన్ మాసంలో జరుపుకునే ఇస్తార్ విందులో, ఆత్మీయ స్వభావాలు ప్రస్ఫుటం అయితాయి. సామూహిక జీవన విధానానికి, విశాల ఆలోచన దృక్పథానికి, ఇఫ్తార్ విందులు నిదర్శనాలు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి, క్రమశిక్షణకు, ఇంద్రియ నిగ్రహమునకు, స్వీయ నియంత్రణకు దాతృత్వానికి, ఆలవాలమైన రంజాన్ మాంసం, మనిషి సత్ ప్రవర్తన దిశలో సాగడానికి, మార్గాన్ని సుగమం చేస్తుంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ఖలిస్తానీ వేర్పాటుకు బ్రిటిషర్ల బీజం...

# చిచ్చుపెట్టి రగిల్చిన మెకాలిఫ్

ఖలిస్తాన్ అంటే పంజాబీ భాషలో పవిత్రమైన స్థానం అని అర్థం. అయితే ప్రత్యేక ఖలిస్థాన్‌కు బీజం వేసింది కూడా బ్రిటిషర్లే. చరిత్రలోకి వెళితే 1857లో నాటి బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన భారత ప్రథమ స్వాతంత్య సంగ్రామంలో యావత్ భారతంలోని అన్ని వర్గాలు ప్రజలు పాల్గొన్నారు. ఆ ఉద్యమ సునామీ బ్రిటీషర్ల వెన్నులో వణుకు పుట్టించింది. అంతకుముందు తమకు సునాయాసంగా లొంగిపోయిన ఇక్కడి స్వదేశీ సంస్థానాధీశులు, ప్రజల్లో ప్రాంతాలు, మతాలకతీతంగా ఏర్పడిన ఐకమత్యం చూసి ఖంగుతిన్నారు. అందుకే మన మోకాళ్లను విరవాలను కున్నారు. ఈసారి శక్తితో కాకుండా యుక్తికి పదును పెట్టారు. అనుకున్నదే తడవుగా మాక్స్ ఆర్థర్ మెకాలిఫ్ అనే ఐర్లాండ్ దేశంలో పుట్టిన బ్రిటీష్ తైనాతీని ఆగమేఘాల మీద భారత్‌కు రప్పించారు. గురుగోవింద్ సింగ్, రంజిత్‌సింగ్, ఫతేసింగ్, జొరావర్‌సింగ్, అర్జున్‌దేవ్ వంటి సిక్కు గురువుల స్ఫూర్తితో దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే 'సిక్కు' మతస్తులను హిందువుల నుంచి వేరుచేసే కుట్రకు తెరలేపారు. మెకాలిఫ్ ఐర్లాండ్‌లో పుట్టినా ఆంగ్లేయ మనస్తత్వం జీర్ణించుకున్న భారత వ్యతిరేక విదీశీయుడు. అతడు అమృత్‌సర్‌లో అడుగుపెట్టి సిక్కుగా మతం మార్చుకున్నాడు. ఆ కాలంలో ఒక ఆంగ్లేయుడు సిక్కుగా మారడం భారత సిక్కులకు ఆశ్చర్యం కలిగించింది. కానీ అందులోని కుట్రను వారు గ్రహించలేకపోయారు. మెకాలిఫ్ తన కుయుక్తులతో భాయ్ కహ్నాసింగ్ నాభా అనే సిక్కును ప్రభావితం చేశాడు. 1897 నాటికి ఈ సిక్కు సూడో మేధావి కలంతో 'హమ్ హిందూ నహీ' అన్న పుస్తకం రాయించాడు. ఆనాడే ఖలిస్తాన్‌కు



బీజం పడింది. హిందూ ధర్మానికి బాహువుల్లా ఉన్న సిక్కుల్లో 'మేం వేరు' అనే భావన కలిగించారు. అంతకుముందు సిక్కులు తమను హిందువుల్లో అంతర్భాగంగానే భావించేవారు. దీంతో హిందూ సిక్కుల మధ్య బ్రిటీష్ వాడి పన్నాగం అమలైంది. ఆర్థర్ మెకాలిఫ్ అన్నంతపనీ చేసి తనకు అప్పగించిన ఆపరేషన్ పూర్తి చేశాడు. సిక్కుల గురుగ్రంథ సాహెబ్‌లో 8346 సార్లు 'హరి' పేరు, 2533 సార్లు రాముని పేరు,17 సార్లు వాహే గురు పేరు స్మరింపబడింది. అలాంటి సిక్కులను హిందూ ధర్మం నుంచి వేరుచేసే కుట్ర మెకాలిఫ్ రూపంలో జరిగింది. ధర్మరక్షణలో వీరులైన సిక్కులను హిందువులను వేరు చేస్తే స్వాతంత్ర్యోద్యమం పలచనవుతుం దనుకున్న తెల్లవాడి మెదడులో పుట్టిన ఆలోచన ఆచరణలోకి వచ్చింది. 1 మే 1905 నాడు అమృత్‌సర్ సరోవరంపై ఉన్న హిందూ దేవీదేవతల విగ్రహాలు తొలగించబడ్డాయి. 1901 జనాభా లెక్కల నాటికి 10 లక్షలు ఉన్న సిక్కు జనాభా1911 జనాభా లెక్కల నాటికి 300 రెట్లు పెరిగింది.ఆర్థర్ మెకాలిఫ్ పెట్టిన చిచ్చు 1940 వరకూ మండింది. మధ్యలో స్వాతంత్య పోరాటం, దేశవిభజన సమస్య వల్ల తడారిన ఈ ఉద్యమం 1940ల్లో మళ్లీ పుంజుకుంది. సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరే శక్తులు పాకిస్తాన్‌లోని పంజాబ్ భాగాన్ని వదిలేశారు. కానీ భారత్‌లో మాత్రం కొనసాగించారు. 1970, 1980 తర్వాత మళ్లీ రాజుకున్న ఈ 'ఖలిస్తానీ ఉద్యమం భింద్రన్‌వాలేల మరణంతో ఆగిపోయింది. ఈ ఉద్యమం వెనుక ఐఎస్‌ఐ శక్తులు ఉండేవని చెబుతారు. ఇపుడు సరికొత్తగా కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లోని కొందరు ఖలిస్తానీ అభిమానులు ఈ ఉద్యమానికి అండదండలు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. బ్రిటన్‌లోని ప్రతిపక్ష పార్టీ గత ఎన్నికల్లో అధికారంలోకి వస్తే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధరణకు డిమాండ్ చేస్తామని అక్కడ హామీ ఇవ్వడం వెనుక ఏ శక్తులున్నాయో ఈ ఉద్యమం వెనుక అవే శక్తులున్నాయి. ఖలిస్తానీలు రైతు చట్టాలను వ్యతిరేకించే పేరుతో రైతుల ముసుగులో ఎర్రకోటపై ఖలిస్తానీ జెండాను ఎగురవేసే ప్రయత్నం చేశారు. మోడీ పర్యటన ను పంజాబ్‌లో అడ్డుకున్న రైతులను నాటి చన్నీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లే ఖలిస్తానీ వేర్పాటువాదులకు ప్రస్తుత పంజాబ్ సీఎం ఆప్ పార్టీకి చెందిన భగవంత్ మాన్ అలాగే పరోక్ష మద్దతు ఇస్తున్నారని సర్వత్రా వినిపిస్తున్న మాట. గన్ లైసెన్స్‌లపై అందరినీ నిర్బంధిస్తున్న పంజాబ్ ప్రభుత్వం బాహాటంగా ఆయుధాలు ధరించి తిరుగుతున్న ఖలిస్తానీలను ఏమీ అనడం లేదని ఇటీవలి ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే పంజాబ్‌లో మిలిటెంట్ ఉద్యమాలు నడిపి జైలులో ఉన్న బంధీసింగ్‌ను విడిపించేందుకు రోడెక్కేవారిని కూడా ప్రభుత్వం చూసీచూడనట్లు వదిలేస్తోంది. అమృత్?పాల్ అనుచరుడు లవ్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు ఓ కిడ్నాప్ కేసులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధిస్తే వందలాదిమంది ఖలిస్తానీలు చేసిన రచ్చ ఇంతా అంతా కాదు. దేశంలో ఇప్పటికే ఉన్న సమస్యలు చాలవన్నట్లు జరుగుతున్న ఈ సరికొత్త వేర్పాటువాద ధోరణి దేశానికి మంచిదికాదు. పాక్‌తో పాటు, విదేశీ ఉగ్రవాదుల ఉచ్చులో పడి భారత్‌ను దెబ్బతీసే శక్తులను ఏరిపారేయాల్సిందే.

## ఉత్సాహంగా శోభకృత్

# ఉగాది ఉత్సవాలు

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఉగాది పచ్చడి సేవించి తెలుగు వారి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రధాన ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణాలు వినిపించారు.రాష్ట్రవ్యాప్తంగా నేతలు ప్రజలు ఈ పండుగను వైభవంగా నిర్వహించారు. ఏపీ సీఎం జగన్ ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా తెలుగు సంప్రదాయాలు సంస్కృతి ఉట్టిపడేలా సాగాయి. తాడేపల్లి లోని ఏపీ సీఎం జగన్ నివాసంలోని గోశాలలో ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆయన సతీమణి భారతిలు సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలకు ముందు శ్రీ వేంకటేశ్వర ఆలయంలో సీఎం జగన్ దంపతులు పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని స్వీకరించారు. సంప్రదాయ దుస్తుల్లో జగన్ భారతి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సీఎం జగన్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశోభకృత్ నామ సంవత్సరం అందరి జీవితాల్లో శుభాలు కలిగించాలని జగన్ ఆకాంక్షించారు. రైతులకు, అక్కచెల్లెమ్మలు సకల వృత్తుల వారికి ఈ శోభకృత్ నామ సంవత్సరంలో మంచి జరగాలని...తద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని జగన్ తెలిపారు. ఉగాది సందర్భంగా సోమయాజి పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా జగన్ సోమయాజిని సన్మానించారు. తిరుమల ఆలయం విజయవాడ కనకదుర్గ ఆలయం నుంచి వచ్చిన పండితులు సీఎం జగన్ మోహన్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం జగన్ దంపతులు వీక్షించారు. ఈ వేడుకల్లో మంత్రి రోజా వైసీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్ కేసులో ఇంటిదొంగలు

### ముగ్గురి అరెస్ట్‌తో తెరపైకి పలువురు పేర్లు

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** టీఎస్పీఎస్సీ ఇంటి దొంగల బాగోతం బయటపడుతోంది. ప్రశ్నాపత్రం లీకేజ్ కేసు లో సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గ్రూప్ 1 పరీక్షలో 103 మందికి వందకుపైగా మార్కులు వచ్చినట్లు సిట్ గుర్తించింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజ్ కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. కమిషన్‌లో ఇందులో పని చేస్తున్న ఇంటిదొంగలను గుర్తించారు. వీరిలో రమేష్ కుమార్, శమీమ్, సురేష్ లను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు నిందితులు సైతం గ్రూప్ 1 ఎగ్జామ్ రాసి 100కి పైగా మార్కులు పొందినట్లు విచారణలో సిట్ అధికారులు గుర్తించారు. పేపర్ లీకేజ్ ద్వారానే ఈ ముగ్గురు ఎగ్జామ్ రాశారని పోలీసులు చెబుతున్నారు. 26 మంది గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాయగా.. వారిలో 8 మంది క్వాలిఫై అయ్యారని గుర్తించారు. పని చేస్తున్న 30 మందికి ఇప్పటికే సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అనుమానితులందరినీ విచారించి.. వారి పాత్రపైనా ఆరా తీయనున్నారు. మార్చి 23వ తేదీన మరోసారి సిట్ విచారణకు కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మి హాజరు కానున్నారు. మరోవైపు.. 9 మంది నిందితులకు మార్చి 23వ తేదీతో




కస్టడీ విచారణ ముగియనుంది. మరోసారి కస్టడీకి తీసుకోవడానికి కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. మరోవైపు మార్చి 23న సిట్ ముందు హాజరై ఆధారాలు సమర్పించాలని ఇప్పటికే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.గ్రూప్ 1 రాసిన వారిలో 20 మంది టీఎస్పీఎస్సీలో వివిధ భాగాల్లో పనిచేస్తున్నారు. దీంతో సిట్ అధికారులు టీఎస్పీఎస్సీలో పని చేస్తున్న రాజశేఖర్ రెడ్డితో సహ 42 మందికి నోటీసులు

ఇచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఎఫ్ఐఆర్ జాబితాలో చేర్చారు. దీంతో నిందితుల సంఖ్య మొత్తం 12కు చేరుకుంది. కాగా టీఎస్పీఎస్సీలో సిస్టం ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి 120 మార్కులు వచ్చాయి. ఇప్పటికే మరో ముగ్గురిని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్ 1 రాసి టాప్ మార్కులు సాధించిన రమేష్, షమీమ్, సురేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. రమేష్ టీఎస్పీఎస్సీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, షమీమ్ శాశ్వత ఉద్యోగి, సురేష్ గతంలో టీఎస్పీఎస్సీ టెక్నికల్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి బయటకు వెళ్ళాడు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ప్రవీణ్, రాజ్ శేఖర్ పెన్ డ్రైవ్‌లను అధికారులు సీజ్ చేశారు. పెన్ డ్రైవ్‌లకు కూడా ప్రవీణ్, రాజ్ శేఖర్ పాస్‌వార్డ్ పెట్టారు. రూ. 14 లక్షల నగదు ఆర్థిక లావాదేవీలపై సిట్ ఆధారాలను సేకరించింది. ప్రశ్నపత్రాలు ఇచ్చిన రేణుకకు నిలేశ్, గోపాల్ ద్వారా రూ.14 లక్షల నగదు అందినట్లు ఆధారాలను సిట్ సేకరించింది. రాజశేఖర్ కాంటాక్ట్స్, వాట్స్ అప్ చాటింగ్ వివరాలను సిట్ అధికారులు సేకరించారు.

# సిట్ కార్యాలయానికి రేవంత్ రాక

### భారీగా మోహరించిన పోలీసులు

### సిట్ ముందు కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** సిట్ విచారణకు రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన్ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. అంతకుముందు.. సిట్ కార్యాలయానికి లిబర్టీ నుంచి నడుచుకుంటూ వెళ్లారు. తన వెంట పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. తన వెంట తెచ్చుకున్న ఆధారాలతో రేవంత్ రెడ్డి.. సిట్ కార్యాలయం లోపలికి వెళ్లారు. రేవంత్ రాకతో హిమాయత్ నగర్ సిట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రేవంత్ రెడ్డికి నోటీసులకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

సిట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన కాంగ్రెస్ నాయకురాలు, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. బారికేడ్లను తోసేసి సిట్ ఆఫీస్ వైపునకు వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీకేజీపై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయడంతో ఆయనకు సిట్ అధికారులు



నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో మార్చి 23వ తేదీన సిట్ ఎదుట హాజరై.. ÷ాఖాఅ పేపర్ లీకేజీపై పలు ఆధారాలను రేవంత్ రెడ్డి అందించనున్నారు. హిమాయత్ నగర్ సిట్ ఆఫీస్ దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిట్ ఆఫీస్ కు వెళ్లే రెండు దారుల్లోనూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలెవరూ రాకుండా పోలీసులు భద్రత పెంచారు. రేవంత్ రెడ్డి సిట్ ముందు హాజరవుతుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు, నిరసనలు చేస్తారనే ఉద్దేశంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.

ఈ క్రమంలో ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే లింగోజిగూడ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డిని చైతన్యపురి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దలు, అధికారుల పాత్రపై విచారణ చేయకుండా... ప్రతిపక్ష పార్టీ నాయకులను విచారణ కు పిలవడం ఏంటని దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవలే మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి పాత్ర ఉందని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించిన వివరాలు అందచేయాలంటూ రేవంత్ రెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఓకే మండలంలో వందమందికి ర్యాంకులు వచ్చాయంటూ రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. దీంతో రేవంత్ వద్ద ఉన్న వివరాలతో సహా ఆధారాలు అందజేయాలని సిట్ ఏసీపీ ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

# కేంద్రంపై విమర్శలు చేస్తే ఐటీ, ఈడీలతో దాడులు

### ఎమ్మెల్సీ కవితకు ఈడీ విచారణ పేరిట వేధింపులు

### సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

**ఆదిలాబాద్,మార్చి23(ప్రజామంటలు):** కేంద్రంపై విమర్శలు చేసిన ప్రతిపక్ష నాయకులపై నరేంద్ర మోదీ ప్రభుత్వం ఐటీ, ఈడీలతో దాడులు చేయిస్తున్నదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ కవితన కేంద్ర సంస్థ ఈడీ విచారణ పేరిట వేధింపులకు గురి చేస్తున్నదని దుయ్యబట్టారు. గురువారం ఆదిలాబాద్‌లో సీపీఎం జన చైతన్య యాత్రను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్యతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో ప్రతిపక్ష నాయకులకు స్వేచ్ఛలేకుండా పోయిందని అన్నారు. ఎనిమిదేండ్లుగా అవినీతి, అక్రమాలు, మతోన్మాదం పేరిట బీజేపీ సాగిస్తున్న ఆగడాలను ప్రజలకు వివరించడానికి యాత్ర చేపట్టినట్లు



వివరించారు. కేంద్రంలోని దుష్ట బీజేపీ పాలనను ప్రజలు అంత మొందించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనం రూ.15 లక్షల చొప్పున పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఏమైందని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం 240 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నదని, రైల్వేలు, విమానాశ్రయాలు, బ్యాంకులకు బడా పారిశ్రామిక వేత్తలకు కట్ట బెడుతుందన్నారు విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నదని పేర్కొన్నారు.

విభజన చట్టంలో భాగంగా తెలంగాణకు గిరిజన యూనివర్సీటీని ఎందుకు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. ప్రమాదకరంగా మారిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలనను ప్రజలు 2024 ఎన్నికల్లో అంతమొందించాలని రాఘువులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సీపీఎం నాయకులు జయలక్ష్మి, బండి దత్తాత్రి, మల్లేశ్, కాంగ్రెస్ నాయకులు సుజాత, సాజిద్ ఖాన్, సీపీఐ నాయకుడు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో పెరుగుతున్న డెలివరీలు

### నార్మల్ డెలివరీలకు వైద్యులు ప్రోత్సాహం ఇవ్వాలి

### లాప్రోస్కోపి ఎక్విప్‌మెంట్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,మార్చి23(ప్రజామంటలు):** ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయని మంత్రి హరీష్ రావు అన్నారు. 99.9 శాతం డెలివరీలలో 66 శాతం ప్రభుత్వ ఆసుపత్రిలలో, 33శాతం ప్రైవేట్ ఆసుపత్రిలో డెలివరీలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లాప్రోస్కోపి ఎక్విప్‌మెంట్‌ను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జెడ్పీ చైర్మన్ రోజా శర్మతోకలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ..రూ.70 లక్షల విలువైన పరికరాలను సిద్దిపేట, గజ్వేల్, ఆసుపత్రికి ఈసీఐఎల్ కంపెనీ బృందం ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు. తెలిపారు.

సర్జరీ చేయడానికి లాప్రోస్కోపి చాలా ఉపయోగపడుతుంది. జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌కి ఈ పరికరాలు అందిస్తున్నాం. దీన్ని ప్రజలకు సేవలు అందించేందుకు వాడాలన్నారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు వ్యాక్యుం అసిస్టేడ్ డెవిసేస్ దోహదం చేస్తుంది.



సురభి మెడికల్ కళాశాలలో వారం రోజుల ముందే సర్జరీలు చేస్తూ డెలివరీ చేయడం సరికాదు. ఐరన్ ట్యాబ్‌లెట్లు పేషంట్స్ సరిగ్గా వాడడం లేదు. వాటిపై దృష్టి సారించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్ సోకకుండా చర్యలు



తీసుకోవాలి. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నాక..పేషెంట్లతో సెక్యూరిటీ గార్డు నుండి వైద్యుల వరకు నవ్వుతూ పలకరిస్తూ చికిత్స అందించాలని హరీశ్ సూచించారు.

# వైసిపికి మరోమారు ఊహించని షాక్

### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా టిడిపి గెలుపు

### అనూహ్యంగా పంచుమర్తి అనూరాధ గెలుపు

**అమరావతి,మార్చి23(ప్రజామంటలు):** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహించని ఫలితంతో పాటు అధికార వైసిపికి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపొందారు. 23 ఓట్లతో అనురాధ గెలుపొందారు. 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికి 23 ఓట్లతో అనుహ్యాంగా ఆమె గెలుపొందారు. వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరిగినట్లుగా తెలుస్తోంది. దీంతో టీడీపీ ఒక ఎమ్మెల్సీ సీటు గెలుచుకుంది. పంచుమర్తి అనురాధ గెలుపుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ షాక్ అయ్యింది. 21 మంది ఎటూ టీడీపీకి ఉన్నారని ముందుగానే డిసైడ్ అయినా.. మరో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడటం సంచలనంగా మారింది. టీడీపీని ఓడించాలని గట్టిగా చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. మొన్నటికి మొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓ స్థానంలో ఓడిపోయింది. ఇంతకీ వైసీపీ నుంచి టీడీపికి ఓటు వేసిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరూ అనేది తీవ్ర చర్చకు దారి తీసింది. ఉత్కంఠ సాగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించారు. అనురాధ గెలిచి తీరుతారని టీడీపీ నేతలు ముందు నుంచే ధీమాగా చెబుతున్నారు. ఇప్పుడు అదే నిజమైంది. 23 ఓట్లతో అనురాధ విజయం సాధించారు. అభ్యర్థి విజయానికి 22 ఓట్లు కావాలి. కానీ అనురాధకు 23 ఓట్లు పద్దాయి. క్రాస్ ఓటింగ్‌పై టీడీపీ నేతలు గంపెడాశ పెట్టుకుంది. అదే నిజమైంది. సాంకేతికంగా టీడీపీకి 23



స్థానాలు ఉన్నప్పటికీ.. ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ (గన్నవరం), కరణం బలరాం (చీరాల), మద్దాళి గిరి (గుంటూరు పశ్చిమ), వాసుపల్లి గణెశ్‌కుమార్ (విశాఖ దక్షిణం) వైసీపీలోకి ఫిరాయించారు. దీంతో టీడీపీకి 19 సీట్లు మాత్రమే ఇప్పుడు ఉన్నాయి. టీడీపీ పోటీ చేసే అవకాశం లేదని, ఈ ఏడు సీట్లను ఏకగ్రీవంగా గెలుచు కుంటామని వైసీపీ నాయకత్వం మొదట భావించింది. కానీ ప్రతిపక్షం అనూహ్యంగా విజయవాడ మాజీ మేయర్ పంచుమర్తి అనూరాధను పోటీలో నిలిపింది. వైసీపీలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి (వెంకటగిరి), కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్) తిరుగుబాటు చేయడం టీడీపీ ఆశలకు ఊపిరి పోసింది. ఇప్పటికే మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో పరాజయం వైసీపీ నాయకత్వానికి మింగుడుపడడం లేదు. అనురాధ గెలుపు వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వాస్తవానికి మండలిలో టీడీపీ పాతినిధ్యం లేదని అనుకున్న సమయంలో నలుగురు సభ్యుల ప్రాతినిధ్యం పెరిగింది. మరోవైపు క్షేత్ర స్థాయి రాజకీయ పరిస్థితిని స్వయంగా చూస్తున్న శాసనసభ్యులు కూడా ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో టీడీపీ వైపు మొగ్గుచూపారన్న చర్చ ప్రారంభమైంది. దీంతో వైసీపీ పెద్దల్లో భయం కనిపిస్తోందని అంటున్నారు. ఈ విజయం రాజకీయంగా ప్రభుత్వానికి పెద్ద దెబ్బేనని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతుందని అధికార పార్టీ భయపడుతోంది.

# పరీక్ష రాస్తుండగా గుండపోటు

### సిపిఆర్ చేసి కాపాడిన 108 సిబ్బంది

**మహబూబ్‌నగర్,మార్చి23(ప్రజామంటలు):** పరీక్ష రాస్తుండగా ఓ విద్యార్థిని గుండెపోటు రావడంతో సమయానికి సీపీఆర్ చేయడంతో విద్యార్థిని ప్రాణాలతో బయటపడింది. ఈసంఘటన మహబూబ్ నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పరీక్ష రాస్తున్న సమయంలో బిందు అనే ఇంటర్ విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో పరీక్ష కేంద్రంలోని పీఆర్డీవో వెంకటేశ్వర్లు వెంటనే 108కు ఫోన్ చేశారు. క్షణాల్లోనే పరీక్ష కేంద్రానికి చేరుకున్న 108 సిబ్బంది సీపీఆర్ చేసి విద్యార్థిని ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఈ మధ్యకాలంలో అన్ని వయసుల వారికి గుండెపోటు వస్తోంది. టీనేజ్ పిల్లలకు కూడా హార్ట్ అటాక్ రావడం ఆందోళన కలిగిస్తోంది. అప్పటిదాకా ఉల్లాసంగా ఉన్న వాళ్లు కూడా ఉన్నట్టుండి కుప్పకూలిపోతున్నారు. ఆసుపత్రులకు తీసుకెళ్లే లోపే చనిపోతున్నారు. ఎవరైనా గమనించి వెంటనే సీపీఆర్ చేస్తే ప్రాణాలతో బయటపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే సీపీఆర్ పై అవగాహన పెంచుకోవలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# పేపర్ లీకేజీ కేసులో 12 మంది నిందితులకు రిమాండ్

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** పేపర్ లీకేజీ కేసులో 12 మంది నిందితులకు నాంపల్లి కోర్టు కోర్టు రిమాండ్ విధించింది. అనంతరం వారిని చంచల్ గూడ జైలుకు తరలించారు. ఇప్పటికే లీకేజీ కేసులో ఆరెస్ట్ అయిన 9 మందిని పోలీసులు కస్డిడికి తీసుకుని విచారించారు. మరోవైపు ÷ాఖాఅ లో పనిచేస్తున్న రమేష్, సురేష్, షమీమ్ లను ఇవాళ పోలీసులు ఆరెస్ట్ చేశారు. వారిని కూడా కోర్టు ముందు హాజురు పరచడంతో 9 మందికి మార్చి 28 వరకు, కొత్తగా ఆరెస్టైన ముగ్గురికి ఏప్రిల్ 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. కేజీ కేసులో ఆరెస్టైన రమేష్, షమీమ్, సురేష్ లు సైతం గ్రూప్ 1 ఎగ్జామ్ రాసి 100కి పైగా మార్కులు పొందినట్లు విచారణలో గుర్తించారు సిట్ అధికారులు. పేపర్ లీకేజ్ ద్వారానే ఈ ముగ్గురు ఎగ్జామ్ రాశారని పోలీసులు చెబుతున్నారు. పనిచేసే 26 మంది గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాయగా.. వారిలో 8 మంది క్వాలిఫై అయ్యారని గుర్తించారు. కమిషన్‌లో పని చేస్తున్న 30 మందికి ఇప్పటికే సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అనుమానితులందరినీ విచారించి.. వారి పాత్రపైనా ఆరా తీయనున్నారు.

# కాన్వాయ్‌లోనే సిఎం భోజనం

### మంత్రులతో కలసి కెసిఆర్ లంచ్

**వరంగల్,మార్చి23(ప్రజామంటలు):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో దెబ్బతిన్న పంటల పరిశీలనకు వెళ్లిన సీఎం కేసీఆర్.. తన కాన్వాయ్‌లో భోజనం చేశారు. హెలీప్యాడ్ దగ్గర కొద్దిసేపు అధికారులు కాన్వాయ్ ఆపారు.



బస్సులోనే సీఎం కేసీఆర్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు భోజనం చేశారు. గురువారం గాలి వానకు పంట నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంలో.. కేసీఆర్ అండ్ టీం ఈ విధంగా భోజనం చేయటం విశేషం. బస్సులోని ప్రజాప్రతినిధులు, అధికారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కొసరి కొసరి వడ్డించారు. పులిహోరతోపాటు ఇతర ఆహార పదార్థాలను స్వయంగా వడ్డిస్తూ.. అందరూ తిన్నారా లేదా అని మరీ మరీ అడిగారు. ఎర్రబెల్లి వడ్డింపులో పులిహోర ఐటమ్స్ స్పెషల్ గా కనిపించింది. ఇక మంత్రులు, ఉన్నతాధికారులు సైతం ఎ÷-లాస్టిక్ బౌల్స్ లోనే తినటం విచిత్రం. అటు ఎంపీ సంతోష్ కుమార్ మాత్రం ప్లేట్ లో భోజనం చేశారు. సీఎం టూర్ అంటే అన్నీ ముందుగానే అరేంజ్ చేస్తారు అధికారులు. అయితే నాలుగు, ఐదు చోట్ల ఒకే రోజు పర్యటన చేయాల్సి రావటంతో.. టైం సరిపోదని.. బస్సులోనే ఈ విధంగా భోజనం కానిచ్చేశారు. ఎర్రబెల్లి అయితే అందరికీ స్వయంగా వడ్డిస్తూ స్పెషల్ గా కనిపించారు విజువల్స్ లో.. సీఎం కేసీఆర్ కూడా పులిహోరతోపాటు అరటి పండు తిన్నారు.. సీఎం కేసీఆర్ బస్సులో భోజనం విజువల్స్ వైరల్ అయ్యాయి.

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

### మీర్‌పేటలో మరో బాలుడిపై కుక్కల దాడి

**హైదరాబాద్,మార్చి23(ప్రజామంటలు):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. తాజాగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 45వ డివిజన్‌లో ఓ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో



బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. కేశవ రెడ్డి కమిటీ హాల్ వద్ద ఈ ఘటన జరిగింది. ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. బాలుడి అరుపులకు ఇంట్లో నుంచి తల్లిదండ్రులు పరుగెత్తుకుంటూ బయటకు వచ్చారు. అప్పటికే వీధి కుక్కలు బాలుడిని పీక్కుతినడానికి ప్రయత్నించడంతో స్థానికులు గమనించి..వాటిని తరిమికొట్టడంతో పారిపోయాయి. కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడిని కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కొంతకాలంగా గ్రేటర్ హైదరాబాద్‌లో వీధి కుక్కలు మనుషులు కనిపిస్తే వెంట పడి కరిచేస్తున్నాయి. పిల్లలు,పెద్దలు అని తేడా లేదు. రాత్రి, పగలు అని తేడా లేదు. బయట మనిషి కనిపిస్తే చాలు కరిచిపడేస్తున్నాయి. కుక్కలు పగబట్టినట్లే ప్రవర్తిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే చిన్నారులు మొదలుకుని మహిళలు, వృద్ధుల వరకు ఎవరినీ వదలడం లేదు. ఒంటరిగా కనిపిస్తే చాలు గుంపులుగా వెంటపడి కురుస్తున్నాయి. వీధుల వెంబడి గుంపులు గుంపులుగా తిరుగుతూ దడ పుట్టిస్తున్నాయి. రాత్రి సమయాల్లో వాహనదారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నిత్యం జిల్లాలో ఏదో ఒకచోట జనాలు కుక్క కాటుకు గురవుతున్నారు. ప్రభుత్వాసుపత్రికి రోజూ పదుల సంఖ్యలో కుక్క కాటు బాధితులు వస్తుండడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రైవేట్ హాస్పిటళ్లలోనూ ఈ బాధితులు కనిపిస్తున్నారు. రోజురోజుకు వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చుతోంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదు.

# పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

**కోరుట్ల మార్చి 23 (ప్రజామంటలు):** పౌష్టికాహారంతోనే ప్రతి వ్యక్తి పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కాసుల హేమలత, ఇ. ప్రేమలత



అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారాలకు చిరుధాన్యాల ఉపయోగం, ప్రయోజనం పై పిల్లలకు పరిపూర్ణ అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కాసుల హేమలత, ఇ. ప్రేమలత అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.



కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ముహమ్మద్ బారి నియామకం

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**భీమదేవరపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ లోని అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ అనితాదేవి



హాజరయ్యారు. అనంతరం చిరుధాన్యాలతో వంటలు చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ, చిరుధాన్యాలు ఆహారంలో వాడడం వల్ల రక్తహీనత లేకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవచ్చని సూచించారు. చిరుధాన్యాలలో విటమిన్లు ఐరన్, జింక్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం అన్ని సమపాల్లో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాడుగుల ఎఁజ్రా, ఉప సర్పంచ్ రజనాచారి, డాక్టర్ మనోహర్ అంగన్వాడీ టీచర్లు విజయ, స్వరూప, శోభ, అరుణ, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్**

**భీమదేవరపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముల్కనూర్ మోడల్ స్కూల్లో 92 వ, వర్ధంతి




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ, స్వతంత్ర ఉద్యమం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు అని కొనియాడారు. దేశ యువత పీడిత ప్రజల వైపు నిలబడి మహనీయుల త్యాగాలను మరవకుండా పాలక వర్గాలను ప్రశ్నించే గొంతుకలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర రామచందర్ నాయక్, రాజు, మహేష్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతా భవన్‌లో భగవద్గీత క్లాసులు

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** స్థానిక గంజి రోడ్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో గీత సత్సంగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెట్టుపల్లికి చెందిన గీత సత్సంగ్ అధ్యక్షులు చీలమంతుల ఛత్రపతి భగవద్గీతలోని శ్లోకాలను విడమర్చి ఏ





విధంగా చదవాలో హృదయాలకు హత్తుకునే విధంగా చెప్పారు. అమానవీయ లక్షణాలు వీడి,దైవి లక్షణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, శ్రీకృష్ణ పరమాత్మ చెబుతున్న విషయాన్ని కళ్ళకు కట్టినట్టు చెప్పారు. వందలాది మంది మాతలు భక్తులు హాజరైనారు. భక్తులందరికీ గీత సత్సంగ్ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గీత సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, గుడికందుల వెంకన్న, చెట్ల మహేష్, పురుషోత్తం, తవుటు రామచంద్రం, ఎన్నాకుల ప్రభాకర్, కోటగిరి అశోక్, గుడికందుల శ్రీనివాస్, బట్టు సుధాకర్, బొడ్ల రాంకిషన్, ఎర్ర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత నవరాత్రి వేడుకలు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి మార్చి 23 (ప్రజామంటలు):** సనాతన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవ వేడుకలు స్మార్త, వైష్ణవ సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రారంభం అయినాయి. ఉగాదితో ప్రారంభించి శ్రీరామ నవమి వరకు క్షేత్రంలో వివిధ ఆలయాలలో నిర్వహించే నవరాత్రి వేడుకలలో పవిత్ర గోదావరి నదిలో మంగళ అభ్యంగన స్నానాలు ఆచరించిన భక్తులు దైవ దర్శనాలు చేసుకోవడం ఆనవాయితీ . వాసంత నవరాత్ర పూజలు చేస్తే అపమృత్యు భయమండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడులు ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నార సింహ పూజలకు ఉందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉగ్ర, యోగ నార సింహ స్వాములుగల ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవా లను తొమ్మిది రోజులపాటు సాంప్ర దాయ పద్ధతిలో నిర్వహిస్తున్న క్రమంలో అనుదినం ఉదయం 5గంటలకు మంగళవాద్యాలతో, వేదమంత్రా లతో, ఆలయాల అర్చకులు గోదావరి నదికి వెళ్ళి, అర్చించి, పుణ్యాహ వాచనాది సాంప్రదాయ కార్యక్రమాలను జరిపి, స్థానిక దైవాల అభిషేకార్థం పవిత్ర జలాలను కొని తెచ్చి ఆలయాలను, ఉత్సవ మూర్తులను సంప్రోక్షణ గావించడం సాంప్రదాయం. దేవస్థానం లోని ప్రధానాల యాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ స్వాములకు ఈసందర్భంగా దేవస్థానం ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ నేతృత్వంలో, వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో విశేషారాధన, పంచోపనిషత్ యుక్త అభిషేకాదులను ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**రామ నవరాత్రి ఉత్సవాలు:**

సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుభ కృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది ఆదిగా శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుకలను ప్రధానంగా పరమ పావనియైన గోదావరినదీ తీరాన వెలసిన రామాలయంలో రామ నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయ రీతిలో ఏటా ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఇందుకొ రకు విస్తృత ఏర్పాట్లను గావించారు. ధనుర్మాసోత్సవాలు, రామనవమి



ఉత్స వాలను ఏటా ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిం చడం ఆలయ అన వాయితి. శ్రీరామనవరాత్రి ఉత్సవాల పవిత్ర దినాల సందర్భంగా, తొమ్మిది రోజులు ఉదయాత్పూర్వం నుండే అభి షేక, నిత్యపూజ, ప్రత్యేక పూజలను వేదోక్త సాంప్రదాయ రీతిలో నిర్వహిం చేందుకు ఆలయ వంశపారంపర్య అర్చకులు తాడూరి బాలకృష్ణ శర్మ, బలరామశర్మ, బాల చంద్ర శర్మ, రఘునాథ్ శర్మ, ఆశృత్, వామనశర్మలు ఏర్పాట్లు గావించారు. మధు శంకరశర్మ, కొరిడే విశ్వనాథ శర్మ, బల్యపెల్లి ప్రసాద్ శర్మ, ఇందవరపు లక్ష్మీ కాంత శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక నవరాత్రి ఉత్సవ ప్రారంభ పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# జనగామ ప్రజలకు ఎం.ఎల్.ఎ. సమాధానం చెప్పాలి

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎన్నికల్లో గెలిచి 9 సం.లు అవుతున్నా జనగామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని జనగామ జెఎసి నాయకులు విమర్శించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా గురువారం జనగామ జిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జనగామ జిల్లా కేంద్రంలో "ఒక్కరోజు దీక్షతో" ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి ప్రశ్నల వర్షం కురిపించారు. జనగామ జిల్లా జెఎసి నాయకులు ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం తీసుకొని దీక్ష నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల జెఎసి కన్వీనర్ చక్రధర్, వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ ఇంచార్జి వెంకట్ రెడ్డి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ.... జనగామ జిల్లా అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నదని, ముత్తిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల హామీలు మరవొద్దని, ఎమ్మెల్యే జనగామ జిల్లా కేంద్రంలో బిసి,ఎస్.సి.ఎస్.టి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి, జనగామ జిల్లా కేంద్రాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలి., పోలీసు ఎస్.పి కార్యాలయం ఏర్పాటు చేయాలి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు, ఎమ్మెల్యే క్యాంప్



కార్యాలయం ఏర్పాటు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు.. చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఒక్కరోజు దీక్షలో "మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, వెంపటి అజయ్, సల్ల మహేష్, అనిల్ చౌహాన్, అఫ్రోజ్" లు కూర్చోగా చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, జరసం మాజీ అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వర చారి, జర్నలిస్ట్ శ్రీకాంత్ లు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

# టిపిసిసి నేత కృష్ణ రావు పరామర్శ

**మల్లాపూర్ మార్చి 23 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం గొట్టెపల్లి గ్రామ సర్పంచ్ కొంపల్లి సరోజన కుమారుడు రాజ విష్ణు రెండు రోజుల క్రితం క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మరణించగా టిపిసిసి నేత జువ్వాడి కృష్ణ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ చిన్న వయస్సు లోనే గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. మరణించిన వ్యక్తి కుటుంబం పేద కుటుంబమని వారి అమ్మ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ వారిది నిరుపేద కుటుంబమని వారు గ్రామంలో చేసినటువంటి పనులు ఏవైతే ఉన్నాయో వాటికి వెంటనే బిల్లులు విడుదల చేయాలని అంతేకాకుండా రాజ విష్ణుకు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. వారు మరణించడంతో పిల్లలు మరియు వారి భార్య దిక్కు దోచని స్థితిలో ఉన్నారని వారి పిల్లలకు ప్రభుత్వం తరుపున నుండి గురుకుల స్కూళ్లలో అడ్మిషన్ ఇప్పించాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. వీరితోపాటు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, గొర్రె పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బుచ్చి రాజు గౌడ్, ఏలేటి రవీందర్



రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, రాజు, నాగరాజుగౌడ్, బాస రాజారెడ్డి, వెలుమల దేవేందర్, కంతి రాజారెడ్డి, రాగుల లక్ష్మణ్, రంజిత్ రెడ్డి, రామ్ రెడ్డి, కందుల గోపి ఉన్నారు.

# ఎంపికైన గ్రామ పంచాయతీలకు అవార్డులను అందచేసిన ఎమ్మెల్యే రాజయ్య

**వేలేరు/ ధర్మసాగర్ మార్చి 23 (ప్రజామంటలు):** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని, దేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం ధర్మసాగర్, వేలేరు మండలాల్లో జాతీయ పంచాయతీ పురస్కారాలను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నర్సరీ, వైకుంఠదామం, పల్లెప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం వంటి మౌళిక సదుపాయాలతో పాటు ట్రాక్టర్ , ట్రాలీ, వాటర్ ట్యాంకర్ ను లాంటి అనేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు.పల్లెల్లో అభివృద్ధి జరిగితేనే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనతో పల్లెల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పల్లెప్రగతి ద్వారా ప్రతినెల నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాలకు నిధులు జమ చేస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పటిష్టంగా ఉండడంతో మారుమూల గ్రామాల్లో కూడా సమూలా మార్పులు వస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన పంచాయితీ, నీటి సమృద్ధి, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధి, సామాజిక భద్రత, మంచి పరిపాలన, మహిళా స్నేహపూర్వక పంచాయతీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ లాంటి 9 అంశాల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మండల స్థాయిలో





ఉత్తమ ప్రతిభను కనబరిచిన గ్రామాలకు ఆయా విభాగాల వారిగా ఎంపికైన పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను ఆయా గ్రామ పంచాయతీలకు అందజేశారు.

# దొమ్మర కుల సంఘ అభివృద్ధికై ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ ఇందిరా నగర్ దొమ్మరకుల సంఘ అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించాలని కోరుతూ



ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన దొమ్మర కుల సంఘనాయకులు. ఈసందర్భంగా నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు

**కొడిమ్యాల మార్చి 23 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన తెలుగు సంవత్సర శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా





ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం, సాయంత్రం గోపూజ, పంచాంగ శ్రవణం తదుపరి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, పులిహోర ప్రసాదం భక్తులకు అందజేయడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చినారు. ఇట్టి పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను సన్మానించిన జిల్లా పిఆర్టియుటిఎస్ నాయకులు

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లా కేంద్రంలో పదవ తరగతి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం ఏర్పాటు కోసం ఉపాధ్యాయుల కోరిక మేరకు ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి మంజూరు



చేయించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే యం. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించిన పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, వూటూరి మహేష్, సంధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పన్నాల లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భూపతి రావు, గుర్రం శ్రీనివాస్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ రావు, బొమ్మకంటి శ్రీనివాస్, ధర్మపురి మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మల్యాల మండల అధ్యక్షులు రత్నాకర్ రావు, జగిత్యాల అర్బన్ మండల ప్రధానకార్యదర్శి శ్యామ్ సుందర్, నాయకులు విజయ్ రావు, తిరుపతి, తిరుపతి రాజు పాల్గొన్నారు.



**జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామ వాసి పగుడాల నరేంద్ర కుమార్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున 90వ అంత్యక్రియలకు కర్ర సహాయం చేసినట్లు తెలిపిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాగ దేవరాజ్**

# ఓ అధికారి మీద కవిత...

**ఎల్కతుర్తి మార్చి 23 (ప్రజామంటలు):**



సారు సారంటాడు నేనే అందరికీ సారంటాడు సారు...!
తన పాటతో అందరినీ అలరించి నవ్విస్తాడు సారు...!
తన మాటలతో గారడీతో మనసు మాయచేస్తాడు సారు...!
తన చూపులతో ఆకర్షించి అందరినీ శాంతపరుస్తాడు సారు...!
తన చేతిరాతలోని మార్చే కాగితపు రషీదంటాడు సారు...!
లిసారు సారంటాడు నేనే అందరికీ సారంటాడు సారు
ఒక వ్యక్తి అనుభవించి రాసిన కవిత

## పేద కుటుంబాలకు, ఆపదలో ఉన్నవారికి
# అండగా నిలుస్తున్న బొమ్మ శ్రీరామ్

**ఎల్కాతుర్తి మార్చి 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కార్యకర్త తంగళ్ళపల్లి కార్తీక్ మరణించగా, వారి కుటుంబాని ,రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపి నాయకులు బొమ్మ



శ్రీరాం చక్రవర్తి అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా "బొమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో బిజెపి గొర్ల కాపర్ల విభాగం జిల్లా అధ్యక్షులు ముష్క వెంకటేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గొడిశాల వినయ్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకటరమణ, సీనియర్ నాయకులు పెరుగు మధుసూదన్ గొడిశాల అర్జున్ బోనగిరి నాగరాజు, గోడిశాల సాంబరాజు, వడ్లకొండ మహేష్, బొమ్మ ఫౌండేషన్ సభ్యులు తదితులున్నారు.

## షీ టీం, ఏహెచ్టియు టీమ్
## ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు సారంగాపూర్ కేజీవిబి హాస్టల్ లో షీ టీం, ఏహెచ్టియు టీమ్ ఆధ్వర్యంలో



విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ , పోలీస్ కళాబృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాల్మీకినగర్‌లో
# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సికింద్రాబాద్ మార్చి 23 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లి లోని వాల్మీకినగర్ కమ్యూనిటీ హాల్ లో ఈనెల 24 శుక్రవారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.



ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ శిభిరంలో డాక్టర్లు కంటి పరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి హబ్సీగూడ కు చెందిన ఆనంద్ ఐ హాస్పిటల్ లో ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేస్తారన్నారు. అలాగే శ్రీ నృసింహా మొరపూడి పాలపాటి ఫౌండేషన్ ఆర్గనైజర్స్ ఉచితంగా కళ్ళద్దాలు ఇస్తారని తెలిపారు. ఈస్ట్ మారేడ్ పల్లి, అడ్డగుట్ట, వాల్మీకినగర్ చుట్టుప్రాంతాల ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాలని జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు
## నేటి యువత కృషి చేయాలి

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ లు చేసిన ప్రాణత్యాగం మరువలేనివి దేశ స్వాతంత్ర్యం కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ అని భగత్ సింగ్ ను నేటి విద్యార్థి, యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు




నేటి విద్యార్థి, యువత కృషి చేయాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ వర్ధంతి , జయంతిని అధికారికంగా నిర్వహించాలనీ ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, ఉపాధ్యక్షులు సంజయ్, సహాయ కార్యదర్శి వంశీ, ఏఐటియుసి నాయకులు ముఖ్రం, కిరణ్, అల్తాఫ్, గర్ల్స్ రచన శ్రీజ సోని అర్చన గౌతమి నాయకులు శివ సాయి రెడ్డి, శోబాన్, హరీష్, మహేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ

● **విజయవంతం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ**

**చిగురుమామిడి మార్చి 23 (ప్రజామంటలు):** కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 8 ఏళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ చలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరణ చిగురుమామిడి మండల కేంద్రంలో విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసహరణ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపు ,పని దినాలు 200 రోజులకు పెంచి కనీస వేతనం 600 రూపాయలు నిర్ణయించడం, ధరల పెరుగుదలను నియంత్రించడం, రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలుకు గ్యారెంటీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం 2023 ఏప్రిల్ 5న లక్షలాదిమందితో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కార్యక్రమ విజయవంతం కోసం ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో విస్తారంగా మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపిని గద్దె దించే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాం. జిల్లా నుండి 100 మంది తరలి వెల్లుతున్ననారు. ఏప్రిల్ 5వరకు గ్రామాల్లో విస్తృతంగా పోస్టర్లు పంపేట్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న మండల గ్రామ సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. మోడీ ప్రభుత్వ కార్పోరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమర శిల పోరాట దాటికి తలోగ్గి కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలు రద్దు చేసినట్లు ప్రకటించి సంవత్సరం దాటింది. అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తున్నది. విదేశీ, స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారిస్తున్నది. దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక సేవా రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కార్కు పట్టడం లేదు. పేదరికం, నిరుద్యోగం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. దేశంలో బిజెపి పాలన అధ్వానంగా తయారైంది. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ప్రతిష్ట మంటగలిసిపోతున్న స్వార్థ రాజకీయ



ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేషాన్ని రెచ్చగొడుతునది. ఈ పరిస్థితుల్లో 2014 ఎన్నికల్లో బిజెపి ప్రకటించిన అభివృద్ధి నినాదం కారు మబ్బుల కరిగిపోయింది. భారత రాజ్యాంగ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. నిరంకుశ నియంతృత్వ పాలన కొనసాగుతున్నది.ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో దేశానికి వెన్నెముక ఉన్న రైతు పారిశ్రామిక ప్రగతికి సంపద సృష్టిలో రేయింబవళ్లు చేమటోడుస్తున్న కార్మిక, కష్టజీవుల డిమాండ్ల పరిష్కారానికై తలపెట్టిన ఏప్రిల్ 5 చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని, మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు ప్రజాసంఘాలను కలుపుకొని గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మారెళ్ల శ్రీలత, నాయకులు సందబోయిన మల్లేశం, వేల్పుల రాములు, పెనుకుల రాజయ్య, గూడెం కుమార్, చెరుకు రాజయ్య, సుంకే కల్పన, గడిపే మల్లేశం, గూడెం పోచయ్య, నారాయణపురం వెంకటీ, మెరుగు చంద్రయ్య, పోతిరెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అకాలవర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి

● **కోడిపల్లి గోపాల్ రెడ్డి**

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతకు వినతి పత్రాన్ని సమర్పించిన కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా కురిసినటువంటి అకాల వర్షాలు, వడగండ్ల వానతో జిల్లాలో పంటలు నష్టపోయి రైతాంగం తీవ్రంగా దెబ్బతిన్నదనీ ప్రధానంగా మిర్చి, మొక్కజొన్న, వరి, పండ్ల తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం కలిగిందని అందుకుగాను రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులను పరామర్శించినటువంటి సందర్భంలో ఇంతవరకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించలేదని, నష్టపోయిన పంటల వివరాలను సేకరించి నివేదిక తయారు చేయలేదని చెప్పడం విచారకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఫసల్ బీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి విపత్కర పరిస్థితుల నుండి రైతాంగాన్ని ఆదుకునే అవకాశాన్ని చేజేతులా చేజార్చుకోవాల్సి వచ్చిందని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులతో నష్ట వివరాలను నమోదు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా యొక్క డిమాండ్. లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపి కిసాన్ మోర్చా ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ చేపట్టవలసి వస్తుందని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు కర్నే నర్సింహారెడ్డి, హనుమంతరావు, తిరుపతి, బిజెపి నాయకులు వీరభత్తిని అనిల్ కుమార్, ఖ్యాతం దశరథ రెడ్డి మదన్ మోహన్, రాగిళ్ల సత్యనారాయణ, బాపురెడ్డి ఎంపీటీసీ మహేష్, శంకర్, అశోక్, రాజేష్, తిరుపతి రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● **మంత్రి కొప్పుల**

**గొల్లపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మన ఊరు - మన బడి' కార్యక్రమం కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా నిలువనున్నదని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 52 లక్షల 67 వేల రూపాయల తో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించి, అనంతరం గ్రామంలో 77 లక్షలతో గంగాదేవి పల్లె నుండి మొగుల్ల చెరువు వరకు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు పునరుద్ధరణ, రైతుబంధు, రైతుబీమా పథకాలను తీసుకువచ్చిం దన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు అమలుతో ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికే 'మన ఊరు %--% మన బడి' కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా



తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమం మొదటి దశలో 9,123 పాఠశాలల్లో రూ.3497.62 కోట్లతో 12 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమము ప్రారంభించిన
# సర్పంచ్ భూమ్ రెడ్డి, డా. ధర్మ నాయక్

**చిగురుమామిడి మార్చి 23 ( ప్రజామంటలు):** గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బొమ్మనపల్లి గ్రామములో కంటి వెలుగు కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఇందుర్తి గ్రామములో కంటి వెలుగు కార్యక్రమము యదావిధిగా కొనసాగుతుంది. కావున బొమ్మనపల్లి మరియు ఇందుర్తి గ్రామ ప్రజలు కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిగురుమామిడి పరిధిలో 10067 మందికి స్క్రీనింగ్ చేయగా, 2569 మందికి రీడింగ్ అద్దాలను, 2045 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టడం జరిగింది, 1223 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను అందజేయడం జరిగిందని వైద్యాధికారి డా. ధర్మ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమములో బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కానుగంటి భూమ్ రెడ్డి, ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, ఉపసర్పంచ్ పెండల శారద సదానందం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ యాదవ్, కార్యదర్శి రమణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. ప్రత్యూష, హెల్త్ సూపర్వైజర్ హాజీ బాబా, వార్డు సభ్యులు మెడుదుల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.





## యువత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాటలో నడవాలి

**భీమదేవరపల్లి మార్చి 22 (ప్రజామంటలు):** యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని జూనియర్ న్యాయవాది తాళ్లపల్లి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. యువత మద్యానికి, మత్తు పదార్థాలకు బానిస కావద్దని యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని, కష్టపడి చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని, చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, చట్టాల పట్ల అవగాహన పెంచుకొని ఆ మహనీయుడు బిఆర్ అంబేద్కర్ బాటలో నడుచుకోవాలని తెలిపారు.



## ఓంకార్ భవనంలో
## విజయ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** విశ్వహిందూ పరిషత్ -బజరంగ్దళ్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రం స్థానిక ఓంకార్ భవనంలో ఆవిష్కరించడం జరిగిందిబజరంగ్దళ్



నాయకులు మాట్లాడుతూ.... 3-04-2023 సోమవారం రోజున స్థానిక శ్రీ మడలేశ్వర దేవాలయం నుండి సాయంత్రం 4గంటలకు యాత్ర ప్రారంభించబడును ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ పీఠం స్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానంద స్వామి వస్తున్నారు. కావున హిందూబంధువులు, మాల దీక్ష పరులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని పట్టణ విశ్వాహిందూ పరిషత్ - బజరంగ్దళ్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములు, అరుణ్, త్రిలోక్, గణేష్, ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏసిఎస్ రాజు, నరేందర్, శ్రీనివాస్, గంగారాం, ఘౌట్ రాంచంద్రం పాల్గొన్నారు.

## వేలేరు నూతన ఎస్ఐగా
## బాధ్యతలు స్వీకరించిన డి. హరిత

**వేలేరు మార్చి 23 (ప్రజామంటలు):** వేలేరు మండల పోలీసు స్టేషన్ లో నూతన ఎస్ఐ గా డి. హరిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వుల మేరకు అర్బన్ మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా డి.హరిత పనిచేసి బదిలీపై వేలేరు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ప్రస్తుతం వేలేరు పోలీసు స్టేషన్ ఎస్ఐ గా పనిచేస్తున్న నవీన్ కుమార్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ




సందర్భంగా నూతన ఎస్ఐ డి.హరిత మాట్లాడుతూ.... పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తమన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శు భాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి సానుభూతి
## తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి మార్చి 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని దండ పెల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాచర్ల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో



కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి సంపత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సభ్యులు పేట ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి గారి ఆదేశాల మేరకు వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది ప్రముఖ న్యాయవాది విష్ణువర్ధన్ గంగాధర్, ఎల్లయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో
## పూజలు, అన్నదానం

**కొడిమ్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయంలో ఉగాది పండుగను



పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు, పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం మాంచాల భూమేష్ మనుమడు అన్న ప్రాసన సందర్భంగా 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్, ఏనుగు ఆదిరెడ్డి ఎల్ల%శీ% శ్రీనివాస్, చెన్న నరేందర్, ఆలయ పూజారి నాగరాజు శ్రీనివాస్, భక్తులు అడేపు రవీందర్, రవి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ
# అవార్డుల ప్రధానోత్సవం 2023

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గ స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం 2023 కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్వచ్ఛ భారత్ లో మరోసారి







తెలంగాణ నెంబర్ వన్. సిఎం కెసిఆర్ చేపట్టిన పల్లె ప్రగతి పథకం ప్రగతి ఫలాలే ఈ అవార్డులు అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ ప్రథమ స్థానాల్లో నిలుస్తూనే ఉంది. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయి. ఈ అవార్డులు రావడంలో ప్రజా ప్రతినిదులు, అధికారుల కీలకం అని అన్నారు. మహాత్మా గాంధీ పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు అని అన్నారని దానికి అనుగుణంగా బాపూజీ ఆశయాల మేరకు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు,జెడ్పీటీసీ లు,వైస్ ఎంపీపీలు, ఎంపివో లు, ఎంపిడివోలు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిదులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు: ఆదరి శ్రీనివాస్**

**భీమదేవరపల్లి మార్చి 23 (ప్రజామంటలు):** ఉద్యమాల జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర




ప్రభుత్వం హామీల అమలుకై సిపిఐ తలపెట్టిన ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 25 న, మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ప్రజాపోరు యాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ యాత్ర భీమదేవరపల్లి మండలంలోకి ఏప్రిల్ ఒకటో తారీఖున కొత్తపల్లి గ్రామం చేరుతుందని అన్నారు. అదే రోజు సాయంత్రం ముల్కనూరులో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు సిపిఐ ఎంపీ సంతోష్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి గారు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిషన్, బాలరాజు, కుమారస్వామి, రవి, వీరస్వామి, మౌనిక, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు.

# నిట్ స్ప్రింగ్ స్ప్రీ' 2023కి హాజరు కానున్న పవన్ కళ్యాణ్

**హన్మకొండ మార్చి 23 (ప్రజామంటలు):** నిట్ కళాశాల ప్రతిష్టాత్మకంగా ఏటా నిర్వహించే స్ప్రింగ్ స్ప్రీ' 2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు కొణిదల పవన్ కళ్యాణ్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వీ.రమణారావు, స్ప్రింగ్ స్ప్రీ %డ% స్టూడెంట్స్ కౌన్సిల్ విద్యార్థులు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఏప్రిల్ 06వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు నిట్ ఆవరణలో నిర్వహించే స్ప్రింగ్ స్ప్రీ' 2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్ పులి, స్ప్రింగ్‌స్ప్రీ ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొ. హీరాలాల్, ప్రొ. ఆనంద్ కిషోర్ కోలా, ప్రొ. హరికృష్ణ, నరేందర్ నాయక్, ఈవెంట్ మేనేజర్, అజయ్, గురునాథ్, మేఘన, లోకేష్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు, స్ప్రింగ్‌స్ప్రీ స్టూడెంట్స్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఫెస్ట్ నిర్వహణ గురించి చాలా ఇన్‌పుట్‌లు తీసుకున్నారని..రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గా ఎలా రూపాంతరం చెందింది మరియు ఇన్‌స్టిట్యూట్ అందించే వివిధ విద్యా కార్యక్రమాల గురించి, ప్రవేశ ప్రక్రియ గురించి కూడా ఆయన ఆరా తీశారు. జాతీయ స్థాయి విద్యా సంస్థ వేడుకల్లో పాల్గొనడం తనకు గర్వంగా ఉందన్నారని, నిట్ స్ప్రింగ్‌స్ప్రీ మరియు స్టూడెంట్స్ కౌన్సిల్ విద్యార్థులు వైభవ్, దేవ్ రాజ్, బాలాజి తెలిపారు.



## లీకులు, స్కాములు తప్ప
# టిఆర్ఎస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు

● **మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** పరీక్ష పత్రాల లీకులు అన్ని రంగాల్లో కుంభకోణాలు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం నాడు జనగామ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో వివరించారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల 2019లో ఇంటర్మీడియట్ పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల దాదాపు 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చేసుకున్న ఈ ప్రభుత్వంలో చలనం రాలేదు. అంతేకాకుండా దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాస్తే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, కార్యదర్శి యొక్క నిర్లక్ష్యం వల్ల పరీక్షా పత్రాలు లీకై కోట్ల రూపాయల దందా జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వ నిఘా విభాగం ఏం చేస్తుంది అని చెప్పి ప్రశ్నించారు. గ్రూప్ 1 పరీక్షలు రాయడానికి విదేశాల నుండి విద్యార్థులు లక్షల రూపాయల ఖర్చుతో విమాన టికెట్లు కొనుక్కొని హైదరాబాద్ కు వచ్చి పరీక్షలు రాస్తే బాధ్యతారహితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి చేతులు దులుపుకున్నది తప్ప ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, కార్యదర్శులపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ హాత్ సే హాత్ జోడో పాదయాత్రను 24వ తేదీన జనగామ పట్టణంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ నాయకులు మోటె శ్రీనివాస్ కిసాన్ కాంగ్రెస్ పట్టణ కమిటీ,




జాయ మల్లేశం కురుమ సంఘం నాయకులు, ఆలేటి సిద్ధిరాములు ,సింగిల్ విండో మాజీ ఛైర్మన్ జిల్లెల్ల సిద్ధారెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగ%శీ% నరసింహారెడ్డి, పిక్క బీరప్ప బోరెల్లి సిద్ధులు భోగారం దయాకర్ రెడ్డి మోటె లింగయ్య, బొట్ల నర్సింగరావు, మచ్చ ప్రవీణ్,గంధమల్ల కమలాకర్, డానియల్, ప్రభాకర్, ధర్మ గోవర్ధన్ రెడ్డి, సర్వల నర్సింగరావు, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వగలబోయిన యాదగిరి,లింగాల నర్సిరెడ్డి, దేవులపల్లి నారాయణ, సూదగాని కృష్ణ కుర్రంల రవికుమార్, నామాల బిక్షపతి, ముచ్చల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి పండితులకు అరుదైన గౌరవం

**(రామ కిష్టయ్య సంగనభట్ల)**

**ధర్మపురి మార్చి 23 (ప్రజామంటలు):** ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి చెందిన లబ్ద ప్రతిష్టులైన పండితులు సన్మానాలు సత్కారాలు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఏటా రాష్ట్ర ప్రభుత్వం పక్షాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉగాది పర్వదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర రాజధానిలో క్రమం తప్పకుండా 8వసారి పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ధర్మపురి వాస్తవ్యులైన పండితునికి అరుదైన అవకాశం, గౌరవం లభించాయి. శృంగేరీ మహా సంస్థాన ఆస్థాన పౌరాణికులు, మల్లాది చంద్రశేఖర శాస్త్రి శిష్యులు, దేశ, విదేశాలలో ప్రవచనాలు చేస్తూ, లబ్ధప్రతిష్టులైన బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఈ సందర్భంగా వరుసగా ఎనిమిదవ సారి పంచాంగ పఠనం చేసి, సన్మానితులయ్యారు. అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆహ్వానం మేరకు ధర్మపురి పండితుడికి అపురూప అవకాశం దక్కింది. ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురికి చెందిన ప్రముఖ జ్యోతిష్యవాస్తు పండితులు, బ్రహ్మశ్రీ పాలెపు రాజేశ్వరశర్మ సిద్ధాంతి శోభకృత్ నామ సంవత్సర నూతన పంచాంగాన్ని బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పఠనం చేశారు. బుధవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించగా, ఈ పంచాంగ శ్రవణాన్ని రాష్ట్రపతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం రాజేశ్వర శర్మ రాష్ట్రపతికి, ప్రత్యక్షంగా పాల్గొనే గవర్నర్‌కు వేద ఆశీర్వచనం అందించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం నూతన తెలుగు పర్వదినం శోభాకృత నామ సంవత్సరం సందర్భంగా జరిగిన ఉగాది వేడుకలలో ధర్మపురికి చెందిన చిలక ముక్కు రమణాచార్యులు, పాలెపు ప్రవీణ్ శర్మ, రొట్టె ప్రహల్లాద్ శర్మలను, హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వం పక్షం దేవాదాయ శాఖ మంత్రి ఘనంగా సన్మానించారు. ధర్మపురి క్షేత్రం లో దేవస్థానంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో భాగంగా, సంగన భట్ల దిలీప్ శర్మ (వేదం),





డాక్టర్ గొల్లపల్లి గణేష్ (సాహిత్యం) గుండి ప్రేమ్ కుమార్, (కళలు) డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ (కవిత్వం), గుండి జగదీశ్వర్ (గాయకులు), బుగ్గారపు రాజేంద్రప్రసాద్, (పంచాంగ కర్త) లను ఈఓ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

# ప్రజలు ఆస్తిపన్ను బకాయిలు 31 మార్చి లోపు చెల్లించండి

● నగర అభివృద్ధికి తోడ్పడాలి

● జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల మార్చి 23 (ప్రజామంటలు):** మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన అస్తి పన్నుల వసూలు పై ఏర్పాటు చేసిన మున్సిపల్ అత్యవసర సమావేశంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా. ఈ సందర్భముగా కలెక్టర్ వార్డు వారీగా ఇంటి పన్నుల బకాయిలపై సమీక్ష చేయడం జరిగినది. అలాగే కలెక్టర్ మాట్లాడుతూ.... వార్డు సభ్యులు అందరూ పట్టణ అభివృద్ధి కై 100 శాతం పన్నులు వసూలు కై ప్రజలకు అవగాహన కల్పించాలి. వార్డు యందు 100 శాతం పన్నులు వసూలు చేయించి సహకరించాలి. ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పిస్తూ వసూలు చేయించాలి. ఒకేసారి పన్ను చెల్లించలేని యెడల పాక్షికముగా చెల్లించే వెసులు బాటు ఉన్నదని తెలిపారు. డిస్కౌంట్, వడ్డీ మాఫీ లాంటి అవకాశములు ఏమి లేవని ఇట్టి విషయంలో ప్రజలలో నెలకొన్న అపోహలు నివృత్తి చేసి పన్నులు కట్టించాలని తెలిపారు. 100 శాతం పన్నులు వసూలు చేయని యెడల 15వ ఫైనాన్స్ గ్రాంట్స్ నిలిపివేయబడుననీ కావున పట్టణ అభివృద్ధి కై 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయించాలని తెలిపారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ....గౌరవ కలెక్టర్ సూచనల ప్రకారము పట్టణ అభివృద్ధికై 100 శాతం పన్నుల వసూలుకై వార్డు సభ్యులందరం సహకరిస్తామని జగిత్యాల పట్టణమును ముందంజ లో ఉండే విధముగా కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి సమావేశం యందు





జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్, మున్సిపల్ కమిషనర్ బి. నరేష్, వార్డు కౌన్సిలర్లు, కొ ఆప్షన్ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# పుట్టినరోజు వేడుకలు

**జనగామ మార్చి 23 (ప్రజామంటలు):** జనగామ మండలం పెంబర్తి గ్రామంలో పెంబర్తి బర్తే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి మునీర్ పుట్టినరోజు సందర్భంగా మసీదు ఆవరణలో మొక్కలు నాటి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునీర్ కు



ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా రాజు మొక్కను బహుమతిగా అందజేయగా ఎంపీటీసీ రవి శాలువాతో సన్మానించారు. అంతకుముందు జనగామ జిల్లాలోని వర్ధన్ ఆశ్రమంలో, రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ఆకలితో అలమటించే వారికి ఒక పూట ఆకలిని తీర్చాలని, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల బిక్షపతి, బండ ఐలమల్లయ్య, బస్వరాజు బాల నర్సయ్య, పెంబర్తి జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి జహీర్, కోశాధికారి ఎండి రజాక్, పోలోజు చంద్రకాంత్, యం.డి ఖలీల్, బైరి శ్రీను, కాంగ్రెస్ యువ నాయకులు బస్వరాజు మల్లేష్,ఇక్కి ప్రవీణ్, బండ ఉమేష్, మంగ నాగరాజు, కంతిరి కరుణాకర్, నిడిగొండ బాను, నిర్మాల సాయికుమార్, బాలగాని ఆదిత్య, జమ్మి శ్రీను, మేకల అరవింద్, చిర్ర మహేష్ తదతరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి,
# మంచి మార్కులు తెచ్చుకోండి

**సికింద్రాబాద్ మార్చి 23 (ప్రజామంటలు):** వార్షిక పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థులు శ్రద్ధగా, ఏకాగ్రతతో చదవాలని, మంచి మార్కులతో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలని బీ.ఆర్.ఎస్ సికింద్రాబాద్



పార్లమెంటరీ సెగ్మెంట్ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్ పేట లోని బండమైసమ్మ నగర్ కాలనీ నాయకుడు, సంఘ సేవకులు పుల్లూరి రామస్వామి ప్రథమ వర్ధంతికి హాజరైన ఆయన ఈసందర్భంగా ఆయన జ్ఞాపకార్థం 250 మంది స్టూడెంట్స్ కు ఎగ్జామ్ ప్యాడ్స్ తో పాటు పలు స్టేషనరీ ఐటమ్స్ లను అందచేశారు.తన తండ్రి పేరుతో స్టూడెంట్స్ కు సాయం చేసిన జర్నలిస్ట్ పుల్లూరి మహేంద్రను పలువురు అభినందించారు. కార్యక్రమంలో గాంధీ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, నాయకులు సైకె లాబ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# టీబీని దేశం నుంచి తరిమికొట్టాలి

**గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు**

**టీబీ డే సందర్బంగా అవేర్నెస్ ర్యాలీ**

**సికింద్రాబాద్ మార్చి 23 (ప్రజామంటలు):** వరల్డ్ టీబీ డే సందర్భంగా గాంధీ ఆసుపత్రిలో గురువారం టీబీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.




ఈసందర్భంగా సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు మాట్లాడుతూ.... టీబీ వ్యాధికి ఆందోళన చెందనవసరం లేదని, ప్రస్తుతం టీబీ నివారణకు అనేక మందులు అందుబాటులోకి వచ్చాయని, ప్రతి ఒక్కరు టీబీ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశం నుంచి టీబీని పూర్తిగా తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీలో ఫల్మనాలజీ హెచ్.ఓ.డీ డా.కృష్ణమూర్తి, అప్తామాలజీ హెచ్ఓడీ ప్రొ.రవిశేఖర్, డా.రాములు, డా.సుచిత్ర, డా.త్రిలోక్, డా.ప్రభుకిరణ్, టీబీ క్లినిక్ సిబ్బంది, నర్సులు, పీజీ వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రత కోసం కమిషన్ ఏర్పాటు చేయాలి

● **జగిత్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్ట శ్రీనివాస్**

గొల్లపల్లి మార్చి 23 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో సేవ్ జర్నలిజం డే పురస్కరించుకుని ప్రెస్ క్లబ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్ట శ్రీనివాస్ అధ్యక్షుడు, బొల్లె రాజన్న ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పై ఏదొరకంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి, ఇలాంటి దాడులు జరగకుండా జర్నలిస్టుల హక్కులను కాపాడే విధంగా చట్టపరమైన చర్యలు పోలీసులు తీసుకోవాలి, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని , పత్రిక స్వేచ్ఛ ను కాపాడాలని , పాత్రికేయ వృత్తి వేతన భద్రత హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులకు రక్షణ కల్పించాలని తాసిల్దార్ మధు కు ర్యాలీగా తరలివెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొల్లె రాజన్న, ప్రధాన కార్యదర్శి ముస్కు కరుణాకర్ రెడ్డి, బొమ్మెన కుమార్, బుర్ర మహేష్ గౌడ్, సంధ వేణి ప్రభాకర్, అంకం భూమయ్య, గందే వేణు మహంకాళి చంద్రశేఖర్, ముస్కు అభిశేకర్ రెడ్డి,మద్దూరి నవీన్, బొనగిరి వెంకటేష్, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com